www.vishalabharati.com
epaper:vishalabharati.com


సోమవారం, హైదరాబాద్
25 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:352

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



# రైల్వేలో నూతన ఒరవడికి శ్రీకారం

## మోదీ హయాంలో రైల్వే శాఖలో నూతనశకం ప్రారంభం

కాచిగూడ రైల్వే స్టేషన్లో వందేభారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని

పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళిసై, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

**ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో రైల్వే శాఖలో నూతన శకం ప్రారంభమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వేలాది రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, ఆధునికీకరణకు మోదీ శ్రీకారం చుట్టారని కొనియాడారు. కాచిగూడ రైల్వే స్టేషన్లో జరిగిన వందేభారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా నేటి నుంచి మరో తొమ్మిది వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని ప్రధాని నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమంగా ఢిల్లీ నుంచే ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరో రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఒకేరోజు అత్యంత ఆధునికమైన, వేగవంతమైన వందే భారత్ రైళ్లను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయనన్ తెలిపారు.**

**హైదరాబాద్,విశాలభారతి:** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రైల్వే నెట్‌వర్క్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. దానికి న్యాయం చేసేందుకు కొత్త రైళ్ల సర్వేకు మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కిషన్రెడ్డి పేర్కొన్నారు. రూ.26,000 కోట్లతో తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు కాబోతుందని, దానికి సమాంతరంగా రీజనల్ రింగ్ రైల్ను తీసుకురాబోతున్నామని కిషన్రెడ్డి చెప్పారు. "బీజేపీ ప్రభుత్వం రైల్వేలో నూతన ఒడికి శ్రీకారం చుట్టింది. వేలాది రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, ఆధునికీకరణకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ చుట్టూ రూ.26,000 కోట్లతో రింగ్రోడ్డు ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ చుట్టూ రైల్వే రింగ్‌రోడ్డు వస్తే అభివృద్ధి వేగం పుంజుకుంటుంది." అని కిషన్రెడ్డి అన్నారు. ఈ స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు హైదరాబాద్లోని కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమై.. బెంగళూరులోని యశ్వంతపూర్ రైల్వే స్టేషన్ వరకు వెలుతుందని రైల్వేశాఖ అధికారులు వివరించారు. మహబూబ్‌నగర్,

..మిగతా 2 లో



# నీచ రాజకీయాలు మానుకో..

- కిషన్‌రెడ్డిపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్
- మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని స్పష్టం
- బిల్ పాసయ్యేటప్పుడు బీజేపీ ఎంపీలు లేరని ఎద్దేవా

..మిగతా 2 లో



# రాజయ్య యూటర్న్

ఇటీవల కేటీఆర్ సమక్షంలో కడియంతో రాజీ

తాజాగా మళ్లీ కాంట్రవర్సీ కామెంట్స్

తాను కడియంతో కలవలేదంటూ వ్యాఖ్యలు

సీఎం ప్రకటించిన టికెట్లలో మార్పులు ఉండొచ్చని కామెంట్

..మిగతా 2 లో

విశాలభారతి, హైదరాబాద్: తాటికొండ రాజయ్య ఇంకా దింపుడు కళ్లెం ఆశలతో ఉన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ కడియం శ్రీహరికి ప్రకటించిన దగ్గర నుంచి అసమ్మతి గళం వినిపిస్తున్న రాజయ్య.. రెండు రోజుల క్రితం ప్రగతిభవన్‌కు వెళ్లి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను కలిశారు. కేటీఆర్ సమక్షంలో కడియంతో రాజీపడుతున్నట్లు చెప్పారు. ఉప్పు నిప్పుగా ఉండే కడియం, రాజయ్యలు ఒకరినొకరు కౌగిలించుకొని కలిసిపోయామనే సంకేతాలు పంపారు. మంత్రి కేటీఆర్ కూడా భవిష్యత్‌లో సముచిత స్థానం ఇస్తామని రాజయ్యకు చెప్పినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ సమావేశం జరిగి రెండు రోజుల కూడా గడవక ముందే రాజయ్య మళ్లీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.కడియం శ్రీహరితో తాను ఇంకా కలిసిపోలేదని.. కార్యకర్తలు అపోహ పడవద్దని చెప్పారు. జనగామ జిల్లాలో మీడియాతో మాట్లాడిన రాజయ్య..

..మిగతా 2 లో



అక్టోబర్ 5 వరకు

# చంద్రబాబు రిమాండ్

**ఏసీబీ కోర్టు**

**విశాలభారతి, ఏపీ బ్యూరో:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి రిమాండ్‌ను పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలిచ్చింది. తొలుత విధించిన రిమాండ్ గడువు నేటితో (24వ తేదీ ఆదివారం సాయంత్రంతో) ముగియగా, చంద్రబాబును సీఐడీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీఐడీ అధికారులు ఈ కేసులో చంద్రబాబుకు రిమాండ్ పొడిగించాలని కోరారు. అలాగే ఆయన్ని మరిన్ని రోజులు కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని కోరారు. ఈ మేరకు రిమాండ్ పొడిగింపు, కస్టడీ పిటిషన్లను న్యాయస్థానంలో దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలిచ్చింది. విచారణ సందర్భంగా తొలుత చంద్రబాబును న్యాయమూర్తి పలు ప్రశ్నలు అడిగారు. మీకు వైద్య పరీక్షలు నిర్వహించారా..? కస్టడీలో మిమ్మల్ని ఏమైనా ఇబ్బంది పెట్టారా..? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ వైద్యపరీక్షలు నిర్వహించారని, విచారణలో ఇబ్బంది పెట్టలేదని సమాధానమిచ్చారు.

# అంతర్జాతీయ మెడికల్ హబ్‌గా తెలంగాణ

- దేశంలో ఎక్కడా లేని ఆరోగ్య సేవలు హైదరాబాద్
- అత్యాధునిక సౌకర్యాలతో అరీట్ హస్పిటల్ ప్రారంభం
- మెడికల్ టూరిజం పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ అంతర్జాతీయ మెడికల్ హబ్‌గా మారుతుందని.. దేశంలో ఎక్కడా లేని ఆరోగ్య సేవలు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలి బయోడైవర్సిటి పార్కు సమీపంలో అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన అరీట్ హస్పిటల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ హాస్పిటల్ 250 పడకల సదుపాయాలతో అత్యాధునిక అంతర్జాతీయ వైద్యం, న్యూరోసైన్సెస్, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, రెనల్ సైన్సెస్, ప్రివెంటివ్ హెల్త్, కార్డియాక్ సైన్సెస్, ఆంకాలజీ, క్రిటికల్ కేర్, గ్యాస్ట్రోసైన్సెస్, పల్మోనాలజీ, రెస్పిరేటరీ డిసీజెస్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో ఆస్పత్రులు అందుబాటులోకి వస్తున్నాయని హర్షం

..మిగతా 2 లో



# బీసీలకు 34 సీట్లు ఇవ్వాల్సిందే

త్వరలో అధిష్ఠానం దగ్గరకు బీసీ నేతలు


బీసీలకు బీఆర్‌ఎస్ 23 సీట్లు ఇచ్చింది

సర్వేలు చూసి బీసీలకు అన్యాయం చేస్తే సహించం

కాంగ్రెస్ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో మార్పు రావాలంటే బడుగు బలహీన వర్గాలకు 34 సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాంధీ భవన్ లో బీసీ నేతలు సమావేశమయ్యారు. పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్,

..మిగతా 2 లో



# డ్రగ్స్ కేసుతో నాకెలాంటి సంబంధం లేదు

- సోషల్ మీడియాలోవి వదంతులు మాత్రమే
- నటుడు నవదీప్

**హైదరాబాద్ ,విశాలభారతి:** గుడిమల్కాపూర్‌లో దొరికిన మత్తుపదార్థాల తీగ లాగితే.. మాదాపూర్ విఠల్నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగిన రేవ్‌పార్టీ డొంక కదిలింది. అందులో పట్టుబడిన

..మిగతా 2 లో



# తుమ్మిడి హట్టి ఎప్పుడు పూర్తి చేస్తరు?

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

కమీషన్ల కోసమే 'ప్రాణహిత చేవెళ్ల' రీడిజైన్

..మిగతా 2 లో

# రైల్వేలో నూతన ఒరవడికి శ్రీకారం

**మొదటిపేజి తరువాయి**

కర్నూలు టౌన్, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో వందేభారత్ ఆగుతుందని తెలిపారు. కాచిగూడ యశ్వంత్‌పూర్ మధ్య 610 కిలోమీటర్ల దూరాన్ని.. 8 గంటల 30 నిమిషాల వ్యవధిలో చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీస్ రేపటి నుంచి.. యశ్వంత్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభం అవుతుందని అధికాలరులు తెలిపారు. 26వ తేదీ నుంచి కాచిగూడ నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ రైలు 8 కోచ్‌లతో నడుస్తుందని.. 7 ఏసీ చైర్ కార్ కోచ్‌లు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ కోచ్ ఇందులో ఉంటాయని చెప్పారు. 530 సీట్ల సామర్థ్యం కలిగివున్న ఈ వందేభారత్ ఎక్స్ప్రెస్ బుధవారం మినహా వారంలో 6 రోజుల పాటు అందుబాటులో ఉంటుందని అధికారులు వివరించారు. విజయవాడ చెన్నై సెంట్రల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సైతం నేటి నుంచి అందుబాటులోకి వచ్చింది. విజయవాడ, తమిళనాడులోని చెన్నై సెంట్రల్ మధ్య ఈ రైలు ప్రయాణిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా వందేభారత్ రైలు పరుగులు తీస్తుంది. ఈ రైలులో ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్, 7 చైర్ కార్ కోచ్‌లు ఉంటాయి. ఈ వందేభారత్ ఎక్స్ ప్రెస్‌లో 530 మంది ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యం ఉంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

# బీసీలకు 34 సీట్లు ఇవ్వాల్సిందే

**మొదటిపేజి తరువాయి**

సురేష్ షెట్కర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు. బీసీలకు సీట్లు కేటాయింపు అంశంపై ఏఐసీసీ పెద్దలను కలవాలని బీసీ నాయకులంతా నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలుస్తానని మధుయాష్కీ తెలిపారు. బీసీలకు బీఆర్ఎస్ 23 సీట్లు ఇచ్చిందన్న ఆయన, కాంగ్రెస్‌లోనూ బీసీలకు న్యాయం చేస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఏ యే నియోజకవర్గాల్లో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉంటారో... ఆయా సీట్లను బీసీ వర్గాలకే కేటాయించాలని పార్టీని కోరారు. సర్వేలు చూపించి బీసీలకు అన్యాయం చేస్తే సహించబోమన్న ఆయన, పీసీసీ చెప్పినట్లుగా బీసీలకు 34 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 హామీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మరోవైపు సీట్ల కోటా విషయంలోనూ తగ్గేదే లేదని కాంగ్రెస్లోని బీసీ లీడర్లు అంటున్నారు. తాడోపేడో తేల్చుకునేందుకూ సోమవారం ఢిల్లీ వెళ్తున్నారు. హైకమాండ్కు లాయల్గా ఉంటూనే పోరాటం చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో లోక్సభ పరిధిలో రెండు సీట్లను ఇవ్వాల్సిందేనని కోరుతున్నారు. బీసీల ఓట్లు లేనిదే ఏ పార్టీ గెలిచే పరిస్థితి లేదని తేల్చి చెప్తున్నారు. బీసీలు ఎక్కువున్నప్పుడు బీసీ లీడర్లకు టికెట్లు ఇచ్చి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. కాంగ్రెస్ సహా ఏ పార్టీలోనూ బీసీలకు న్యాయం జరగడం లేదని అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. బీసీ ఓటర్లు అధికంగా ఉండి, గెలిచే అవకాశం ఉన్న నియోజకవర్గాలల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు మధుయాష్కీ. తెలంగాణలో మార్పు రావాలంటే బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు అవుతుందని, బహుజనుల పాత్ర ఏమిటి అని అడుగుతున్నామన్నారు. పీసీసీ చీఫ్ పని చేసిన వ్యక్తులు, సీఎల్పీ నేతలు గతంలో ఓడిపోయారని మధుయాష్కీ గుర్తు చేశారు. బీసీలకు సీట్ల కేటాయింపు పై సోనియా, రాహుల్‌ను కూడా కలుస్తామని మధుయాష్కీ తెలిపారు.

# రాజయ్య యూటర్న్

**మొదటిపేజి తరువాయి**

ప్రగతిభవన్‌లో ఏమీ జరగలేదన్న రీతిలో స్పందించారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశాను. ఆయనతో కాసేపు మాట్లాడారు. అదే సమయంలో కేటీఆర్ దగ్గర కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉంటే కలిసి ఫొటో మాత్రమే దిగామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో కార్యకర్తలు ఎలాంటి అపోహకు గురి కావొద్దని సూచించారు.అధిష్టానం నిర్ణయాన్ని అందరూ శిరసా వహించాల్సి ఉన్నది. 2018లో ఎలా అయితే స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలను కలిపే కార్యక్రమం జరిగిందో.. ఇపపుడు కూడా అలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ 115 టికెట్లు ప్రకటించారు. అయితే నివేదికలు, సర్వే రిపోర్ట్‌లు వచ్చిన తర్వాత మార్పులు చేర్పులూ ఉంటాయని చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు టికెట్ ప్రకటించిన స్థానాల్లో బీఫామ్‌లు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు.టికెట్లు కేటాయించే సమయంలో మంత్రి కేటీఆర్ అమెరికాలో ఉన్నారు. అందుకే ఇప్పుడు వెళ్లి కలిశాను. చాలా బాగా పని చేస్తున్నావు.. టికెట్ నీకే అని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు మీడియాకు చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ, ఎంపీ పదవిని కూడా ఆఫర్ ఇచ్చినట్లు తెలిపారు. తాటికొండ రాజయ్య వ్యాఖ్యలతో ఘన్‌పూర్ కార్యకర్తల్లో గందరగోళం నెలకొన్నది. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో చూస్తే.. అక్కడ కడియం, రాజయ్య మధ్య సయోధ్య కుదిర్చినట్లే కనపడింది. ఇద్దరూ ఒకరినొకరు కౌగలించుకొని మరీ ఆ వీడియోలో కనపడ్డారు. కానీ ఇప్పుడు హఠాత్తుగా రాజయ్య మాట మార్చడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్య కావాలనే గందరోళ పరిస్థితులు సృష్టిస్తున్నట్లు నాయకులు ఆరోపిస్తున్నారు. ఎలాగైనా టికెట్ సాధించాలనే కుట్రతోనే రాజయ్య ఇలా వ్యవహరిస్తున్నట్లు కడియం మద్దతుదారులు చెబుతున్నారు. ఇప్పటికే టికెట్ మరొకరికి కేటాయించినా.. కార్యకర్తల్లో కన్ఫ్యూజన్‌కు గురి చేసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని సూచిస్తున్నారు.

# తుమ్మిడి హట్టి ఎప్పుడు పూర్తి చేస్తరు?

**ఆసిఫాబాద్, విశాల భారతి:**

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించే తుమ్మిడి హట్టి ప్రాజెక్టు పూర్తి చేయడంలో సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో నిర్వహించిన ర్యాలీ అనంతరం పార్టీ ఆఫీస్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించే తుమ్మిడి హట్టి, సాండ్ గాం, రణవెల్లి, కోర్సిని, గూడెం,హుడికిలి, లోనవెల్లి, సూర్జాపూర్, జంబుగ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేయడంలో బీఅర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.900 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ పూర్తయినా ప్రాజెక్టు నిర్మించడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని అన్నారు. కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసమే కేసీఆర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేసి,ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను ఎడారిగా మార్చారని ఆరోపించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం అందక దశాబ్ద కాలంగా తీరని అన్యాయానికి గురయ్యారన్నారు. లక్షా 15 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన కేసీఆర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వం ఎందుకు మీనామేషాలు లెక్కిస్తుందని ప్రశ్నించారు.సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై



పూర్తి స్థాయి విచారణ చేపట్టి కేసీఆర్ అవినీతి, అక్రమాలను ప్రజలముందు ఉంచుతామన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చిన కోనేరు కోనప్ప అరాచకాలు సిర్పూర్ గడ్డపై పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ఆయనను ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిర్పూర్ లో జరిగే రాజకీయ పోరాటం బీఎస్పీ,బీఆర్ఎస్ పార్టీల మధ్య కాదన్న ఆయన 30 మంది ఆంధ్రా కుటుంబాలకు 3 లక్షల మంది పేద వర్గాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా వివరించారు.స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాఫియా ఆగడాలను పోవాలంటే వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి, విజయ నిర్మల, సిడెం జ్యోతి, జిల్లా ట్రెజరర్ నవీన్, మనోహర్, రాం ప్రసాద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలు మానుకో..

- కిషన్‌రెడ్డిపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్
- మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని స్పష్టం
- బిల్ పాసయ్యేటప్పుడు బీజేపీ ఎంపీలు లేరని ఎద్దేవా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం పీక్స్ కి వెళ్లింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకి పార్లమెంటు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. దీన్ని క్యాష్ చేసుకోవాలని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య మాటల చిచ్చు రాజుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఘనత మాదంటే.. కాదు కాదు మాదే అని వాదించుకుంటున్నాయి. తాజాగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిప్పులు చెరిగారు. తనను ఉద్దేశించి కిషన్ రెడ్డి చేసిన విమర్శలకు కోమటిరెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. నీచ రాజకీయాలు మానుకో అంటూ కిషన్ రెడ్డికి కోమటిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది. స్వయంగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తున్నామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మా బిల్లు అంటూ సోనియా గాంధీ ప్రకటన కూడా చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్ పాస్ అయ్యేటప్పుడు 66మంది బీజేపీ ఎంపీలు కూడా లేరు. 66 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు లేరో కిషన్ రెడ్డి సమాధానం చెప్పు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలని కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని చెప్పిందే కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల్లో లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ అంటూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను బీజేపీ ఏర్పాటు చేసింది.



తెలంగాణ కోసం రాజీనామా చేయని వ్యక్తి కిషన్ రెడ్డి. అలాంటి వ్యక్తికి మాపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదు. పార్లమెంటు సమావేశాలకు వస్తున్నప్పుడు ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడం వల్ల మేము ఆ సమయంలో పార్లమెంటులో లేము" అని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

# డ్రగ్స్ కేసుతో నాకెలాంటి సంబంధం లేదు

**మొదటిపేజి తరువాయి**

వైజాగ్‌కు చెందిన రాంచందర్ ద్వారా మత్తు పదార్థాలను.. నవదీప్ కొనుగోలు చేసినట్లు పోలీసులు ఆధారాలు సేకరించి నిందితుల జాబితాలో చేర్చారు. మాదాపూర్ డ్రగ్స్ కేసు ఆధారంగా విచారించగా తొలుత తనకేం తెలియదని బుకాయించేందుకు ప్రయత్నించినా.. పోలీసులు అతడి ఫోన్‌కాల్ డేటా, డ్రగ్స్ నిందితులతో జరిపిన సంప్రదింపులు, పబ్బుల్లో ఏర్పాటు చేసిన పార్టీల వివరాలు ఎదుట ఉంచటంతో దారికొచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై మరింత లోతుగా విచారిస్తే బెంగళూరు, దిల్లీ, ముంబయికి చెందిన డ్రగ్స్ విక్రయించే వారితో పరిచయాలు ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు.
పాన్‌ఇండియా తరహాలో టీఎస్న్యాబ్ డ్రగ్స్‌పై లోతుగా దర్యాప్తు చేస్తోందని నటుడు నవదీప్ అన్నారు. మత్తుపదార్థాల కేసులో పారిపోయానంటూ మాధ్యమాల ద్వారా వచ్చినవి వదంతులు మాత్రమేనని స్పష్టం చేశారు. పోలీసులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానమిచ్చినట్లు తెలిపారు. కేసుతో తనకెలాంటి సంబంధం లేదని.. నోటీసులిస్తే వచ్చానని వివరించారు. గతంలో పబ్ నిర్వహించినపుడు సిట్, ఈడీ దర్యాప్తునకు హాజరయ్యానని.. అప్పుడు ఇచ్చిన జవాబులే ఇప్పుడు నార్కోటిక్ పోలీసులకు ఇచ్చినట్లు తెలిపారు. పోలీసులు ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. "పాన్ఇండియా తరహాలో టీఎస్న్యాబ్.. డ్రగ్స్‌పై లోతుగా దర్యాప్తు చేస్తోంది. మత్తు పదార్థాల కేసులో పారిపోయానంటూ మాధ్యమాల ద్వారా వచ్చినవి వదంతులు మాత్రమే. పోలీసులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పాను. ఈ కేసుతో నాకెలాంటి సంబంధం లేదు. నోటీసులిస్తే వచ్చాను. గతంలో



పబ్ నిర్వహించినపుడు.. సిట్, ఈడీ దర్యాప్తునకు హాజరయ్యాను. అప్పుడు ఇచ్చిన జవాబులే ఇప్పుడు నార్కోటిక్ పోలీసులకు ఇచ్చాను. పోలీసులు ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరవుతాను" అని నవదీప్ అన్నారు.
మరోవైపు, మాదాపూర్ డ్రగ్స్‌కేసులో నవదీప్‌ను సుదీర్ఘంగా విచారించినట్లు టీఎస్న్యాబ్ ఎస్పీ సునీతారెడ్డి తెలిపారు. కేసులో 81 లింకులను గుర్తించామని, వాటిలో నవదీప్ 41 లింకుల వివరాలు అందించినట్లు వెల్లడించారు. సిట్, ఈడీ విచారణ ఎదుట డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఫోన్లలోని డేటాను నవదీప్ పూర్తిగా తొలగించారని.. ఆ సమాచారం తిరిగి సేకరించాక మరోసారి విచారిస్తామని సునీతారెడ్డి వివరించారు. "మాదాపూర్ డ్రగ్స్‌కేసులో నవదీప్‌ను సుదీర్ఘంగా విచారించాం. ఈ కేసులో 81 లింకులను గుర్తించాము. వాటిలో నవదీప్ 41 లింకుల వివరాలు అందిచాడు. సిట్, ఈడీ విచారణ ఎదుట డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఫోన్లలోని డేటాను నవదీప్ పూర్తిగా తొలగించాడు. ఆ సమాచారం తిరిగి సేకరించాక మరోసారి విచారిస్తాం" అని సునీతారెడ్డి, నార్కోటిక్ బ్యూరో ఎస్పీ తెలిపారు.



# అంతర్జాతీయ మెడికల్ హబ్‌గా తెలంగాణ

**మొదటిపేజి తరువాయి**

వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నాయన్నారు. వైద్య సేవలు పొందేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి కూడా ప్రజలు వస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మెడికల్ టూరిజం పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.వైద్య నిపుణులు, అన్నిరకాల సిబ్బంది, సౌకర్యాలు ఉండడం వల్ల హైదరాబాద్ మెడికల్ హబ్‌గా పెరిగేందుకు ఒక కారణమని అన్నారు. హైదరాబాద్‌లో వైద్యరంగమే కాకుండా ప్రతి రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు ప్రజలకు ఆర్థిక భారం కాకుండా తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని అరిట్ ఆస్పత్రి యాజమాన్యానికి సలహా ఇచ్చారు. . ఆసుపత్రి సేవలను పొందడంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించి.. మెరుగైన సేవలను అందించటమే లక్ష్యంగా అరిట్ హాస్పిటల్స్‌ని నిర్మించామని హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ తీగల విజయేందర్ రెడ్డి తెలిపారు.'హైదరాబాద్‌లో మరొక అంతర్జాతీయ స్థాయిలో అరిట్ ఆస్పత్రిని ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు ఫార్మా హబ్, ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్ త్వరలోనే మెడికల్ గ్లోబల్ హబ్‌గా మారనుంది. పక్క రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలు, వివధ దేశాల నుంచి హైదరాబాద్‌కి వైద్య సేవల కోసం వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ ఆస్పత్రుల మాదిరిగా తీర్చిదిద్దుతున్నాం. హైదరాబాద్‌కి వివిధ ప్రదేశాల నుంచి వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోంది. మెడికల్ టూరిజం కూడా పెరుగుతోంది. ప్రస్తుతం ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి దొరుకుతోంది. మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని తక్కువ డబ్బులతో.. మంచి వైద్యం అందించాలని అన్నారు.

# నేడు టీడీపీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన

- రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- చంద్రబాబుకు మద్దతుగా భారీగా తరలి రావాలని పిలుపు

**విశాల భారతి, హైదరాబాద్:**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు టీడీపీ శ్రేణులు మౌన ప్రదర్శన నిర్వహించనున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో మెంబర్లు, కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొననున్నారు. దేశ రాజకీయాల్లోనే సీనియర్‌నేతగా ఉన్న చంద్రబాబు నాయుడుకు చిన్న అవినీతి మచ్చలేదని, అలాంటి నిజాయితీ, దార్శనికత గల నేతను రాజకీయ కక్షసాధింపులో భాగంగా అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడాన్ని యావత్ ప్రపంచం ఖండిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. ఏపీ సీఎం జగన్ కుట్రలు ఎప్పటికీ నడవని, తెలుగు ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు పై జగన్ ప్రభుత్వం అన్యాయంగా అవినీతి కేసులో ఇరికించి అరాచకానికి పాల్పడటాన్ని దేశం మొత్తం విమర్శిస్తుం



దన్నారు. అందులో భాగంగానే చంద్రబాబు కు సమాజంలోని అన్నివర్గాల ప్రజలు మద్దతుగా నిలబడాలని కాసాని పిలుపునిచ్చారు. చంద్రబాబు కు సంఘీభావం తెలుపుతూ.. అక్రమ కేసులు ఉపసంహరించుకొని వెంటనే ఆయన్ని జైలు నుంచి విడుదల చేయాలన్న డిమాండ్‌సోమవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ ఘాట్ వరకు టీడీపి ఆధ్వర్యంలో నోటికి నల్ల దుస్తులు కట్టుకొని మౌన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అన్ని స్థాయిల పార్టీ నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు.



# పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

**మణుగూరు, విశాల భారతి :**

మండలం లోని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ రోజు గడప గడపకు పాదయాత్ర రాయిగూడెం కాలనీ, చిన్న రాయిగూడెం, కమలాపురం, గ్రామాలలో పాదయాత్ర జనప్రభం జనంతో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి మహిళలు హరతులతో స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ప్రతి పేదోడికి అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం గడప గడపకు పాదయాత్రలో బాగాంగా ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకి మేలు జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2, 00 000 రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని, 5 లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుంది, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ ఇస్తుందని వారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షలు, కుటుంబంలోని వృద్ధులు ఇద్దరు ఉంటే 5000 వేలు ఒక్కరైతే 4000 వేల రూపాయలు అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ కార్డ్స్ గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వరరావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంకర్,విరంకి వెంకట్రావు గౌడ్,తరుణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి,నిట్ట జీవరత్నం,మాజీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూరం రవి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్,బల్లెం సురేష్,జరుపుల జగన్,కుంజా నాగేశ్వరరావు, మాటూరి నర్సింహారావు,మునిగేల బిక్షం,కొలపిన్ని మానస, ఉప్పడి అనిత, ఆముదల శ్యామల,కుమ్మరికుంట్ల మౌనిక,కుంచపు పద్మ,గద్దల ఆదిలక్ష్మి,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు నిర్వహించండి

**ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్క వంతుల కోటేశ్వరరావు**



**గరిడేపల్లి, విశాల భారతి :** కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజలో చైతన్యం తీసుకురావాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్క వంతుల కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వ్యవస్థ పట్టిపీడిస్తుందని, దీనితో ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అసమానతలు పెరిగి మనసుల మధ్య వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, దీనిని రద్దుచేయుటకు అందరు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కులం సాంఘిక, సామాజిక, ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తిగా వ్యతిరేకమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, మైనార్టీ, ఆదివాసి గిరిజనులకు తిండి, బట్ట, ఇల్లు, విద్యా, వైద్యం తదితర సౌకర్యాలు కలిగి ఆత్మ గౌరవంతో బ్రతకగలిగే జీవితాలను నెలకొల్పుటకు ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్యూల్డ్ కులాల ప్రజలపై దాడులు, హింస, ప్రజల మధ్య విద్వేషాలు మరింత పెరుగుతున్నాయని, ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే కులం రద్దు కావాలని, మనసులందరూ సమానమని, దోపిడీ వ్యవస్థ రద్దు కోసం పోరాటం చేశారని ఆయన ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు. కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు నవీన్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పార్టీ నాయకులు మేకల నాగేశ్వరరావు, వీసాల వెంకటేశ్వర్లు, నాగయ్య, శ్రీను, కనకయ్య, రాజు, మాశేటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పర్యటనను సక్సెస్ చేయాలి

**భద్రాచలం, విశాల భారతి:** స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థ డాక్టర్ తెల్ల వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ 30వ తారీఖు జరిగే కేటీఆర్ పర్యటన విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి నాయకుడి కార్యకర్తపై ఉందని ఆ రోజు జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు మండల ప్రధాన కార్యదర్శి కొండిచెట్టి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్ చింతాడు చిట్టిబాబు ఎండి నవాబు రత్నం రజినీకాంత్ జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్ యూత్ డివిజన్ అధ్యక్షులు మల్లెల లోకేష్ మండల యూత్ అధ్యక్షులు గాడి విజయ్ సెక్రటరీ వెంకట్ కార్మిక జిల్లా అధ్యక్షులు చుక్క సుధాకర్దిశ కమిటీ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ లక్కవత్ వెంకటేశ్వర్లు అభయాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ తాళ్ల రవికుమార్ కనకదుర్గ అమ్మవారి చైర్మన్ చింతల రామకృష్ణ గ్రంథాలయం చైర్మన్ మామిడి పుల్లారావు మాజీ మాజీ మండల అధ్యక్షులు యశోద నగేష్ నాయకులు నక్క ప్రసాద్ చాట్ల రవికుమార్ మండల మహిళా అధ్యక్షురాలు గంగాభారతి ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి సీనియర్ నాయకులు కేతినేని లలిత ఎండి ముంతాజ్ మానే కమల సీతామాలక్ష్మి అనురాధ మైదులి బిబి తదితరులు పాల్గొన్నారు.



# కుల నిర్మూలన కోసం ఉద్యమిద్దాం

**సీపీఐ ఎంఎల్‌న్యూడెమోక్రసీ పిలుపు**

**మహబూబాబాద్, విశాల భారతి:** భారత దేశంలో ఉన్న కుల వ్యవస్థ నిర్మూలనకై ఉద్యామి దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కా,, మండల వెంకన్న పిలుపునిచ్చారు. జ్యోతారావు భాపూలే స్థాపించి "సత్య సోదాక్ " 150 వ అవిర్భార దినోత్సం సందర్భంగా "కుల నిర్మలన అచరణత్మక కర్య క్రమములో బాగంగా ఈ రోజు మహత్మా జ్యోతిరావు భాపూలే విగ్రహం కు పూల దండ వేయుడం జరిగింది. అనంతరం సభను ఉద్దేశించి కా,, మండల వెంకన్న మాట్లాడుతూ.. నాడు సనాతన సంప్రదాయ పేరుతో సతీ సహగమనం లాంటి వాటికి వ్యతిరేకంగా కుల వ్యవస్థ, అంటరాని తనం కు వ్యతిరేకంగా పూలే తన భర్య ద్వారా అందరకి విధ్య ను అదించాలని చైతన్య వంతమైన కార్యక్రమాలు నిర్వహించిడం తో పాటు కుల నిర్మూలన కోసం సత్యసమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి చైతన్య పరచడం జరిగింది నేడు దేశం లో బిజెపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత దళిత, గిరిజన మైనారిటిపై దాడులు అత్యచారాలు, హత్యలు పేరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా పూలే స్ఫూర్తిలో హిందుత్వ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న, సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న, పార్టీ డివిజన్ నాయకులు కామ్రేడ్ సామా పాపయ్య, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య, పట్టణ నాయకులు కుక్కమూడి యాకయ్య, తెలబోయిన కృష్ణ, బానోత్ భీమ, వేణు, ఉపేందర్, కళ్యాణి, శారద తదితరులు పాల్గొన్నారు.



# 'సత్య శోధక్' స్థాపించి 150 ఏండ్లు'

**మహబుబాబాద్/ బయ్యారం, విశాల భారతి :** 'సత్య శోధక్' సంస్థ ముఖ్య ఉద్దేశం. మహిళా సాధికారత అనగారిన మహిళల యొక్క హక్కులు కాపాడుకోవడం కోసం వారికి చదువు ఎంతో అవసరమని భావించి అందరికీ సమాన హక్కులు ఉండాలని మనుషులందరూ సమానమే అని మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసినటువంటి సంస్థ మనకు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంకా ఎంతోమంది అణగారిన ప్రజలు చదువుకు దూరంగా ఉంటున్నారు. దీనికి కారణం ఈ దేశంలో రెండు రాజ్యాంగాలు అమలవుతున్నాయి. ఒకటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం. రెండు రాయబడనటువంటి మనువాద రాజ్యాంగం ఈ దేశంలో పాలకులు రాజ్యాంగబద్ధంగా ఎన్నిక అయినా కూడా మన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో వారికి చిత్తశుద్ధి లేదు.మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసీ స్రమైనారిటీ విద్యార్థులు యువకులు మహిళలు అందరూ కూడా ఆ దంపతుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మన హక్కులను కాపాడుకోవాలని పోరాడాలని పిలుపునిస్తూ వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ జన సభ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని భాస్కర్, ప్రముఖ కవి సాకీ, బిసి జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్, సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, క్యూ న్యూస్ జిల్లా రిపోర్టర్ తుడుం రాజేష్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, కృష్ణ,బీసీ నాయకులు రామగిరి మహేష్, సతీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యతిరేక చైతన్యమే కుల నిర్మూలనకు పునాది

- **దళితులపై కులోన్మాద దాడులను ప్రతిఘటిద్దాం.**
- **సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్**




**మహబుబాబాద్/ కేసముద్రం, విశాల భారతి:** సత్యశోధక్ సమాజ్ 150వ స్థాపన దినోత్సవ సందర్భంగా ఈరోజు కేసముద్రం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పిలుపులో భాగంగా కేసముద్రం తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించి పూలమాల వేసి అనంతరం సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజన్న అధ్యక్షతన జరిగిన సభలో శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ.. దోపిడీ పీడనలేని సమాజ స్థాపన జరిగిన రోజే మహాత్మ జ్యోతిరావు బాపులే కన్న కలలు నిజమవుతాయని సమసమాజ స్థాపన జరిగిన రోజే కుల నిర్మూలన జరుగుతుందని దీనంతటికీ కమ్యూనిజం ఒకటే మార్గం అని వారన్నారు ఈ కార్యక్రమంలో కొట్టం అంజయ్య ,బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు ,బండి రాజు ,రమేష్, వెంకన్న ,బరిగల శ్రీను, సోహన్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడికి ఆర్థిక సాయం

**నూతనకల్ , విశాల భారతి :** నూతనకల్ మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేల్పుల రాంమల్లు యాదవ్ మొన్న జరిగిన ప్రమాదంలో తలకు గాయమై హైదరాబాద్ ఒమీని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలపగా కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఇటికాల చిరంజీవి వెంటనే స్పందించి హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఆకట్టుకుంటున్న కేదారి నాథ్ సెట్**




**తొర్రూర్, విశాల భారతి :** పట్టణం కేంద్రం లో సాయి నగర్ లో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. రాజా యూత్ ఆధ్వర్యంలో శివ పార్వతుల సమేత వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి మనసారా ఆరాధించారు. మహారాష్ట్రలోని నాగపూర్ కళాకారులచే కేదారి నాథ్ సెట్ వేయించి అందులో బొజ్జ గణపయ్యను ప్రతిష్ఠించారు.

ఉత్తరాఖండ్ లో కొలువైన కేదారినాథ్ ఆలయాన్ని దర్శించేందుకు స్థానికులకు అవకాశం ఉండకపోవడంతో ఆ మాదిరి సెట్ ను ఏర్పాటు చేసి ఆ ఆలయాన్ని దర్శించిన అనుభూతిని కలగ చేస్తున్నారు.సాయినగర్ రాజా యూత్ ఆధ్వర్యంలో గత 21 ఏళ్లుగా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజాది క్రతువులు నిర్వహిస్తున్నారు.వినాయక మండపం వద్ద నిత్యం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నారు.ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల విఘ్నాలు తొలగి విజయం సాధించాలని వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# సమాజ సేవలో ముందుండే పవన్ కల్యాణ్

**పాలకుర్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వెల్దుర్తి నగేష్**

**తొర్రూర్, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మూడో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్దుర్తి నగేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా ఇంచార్జ్ నగేష్ మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గం లో మొత్తం 257 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించడం జరిగింది. వాటి ద్వారా ప్రమాదవ వశాత్తు మరణం సంభవించినప్పుడు 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వబడును అని అదేవిధంగా స్వల్ప గాయాలు అయినప్పుడు 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో 32 మంది జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించే ఆవకాశం ఉందని మా అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అదే విధంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి పవన్ కళ్యాణ్ మనోగతం బుక్కులు, బ్యాగు, గ్లాసు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్దుర్తి నగేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల శంకర్ ప్రసాద్,ఉపాధ్యక్షులు పోరండ్ల సందీప్, సీనియర్ నాయకులు రేగురి సాయికిరణ్, జనసేన పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జలకం శివ , డివిజన్ ఉపాధ్యక్షులు గాడి పల్లి సంతోష్, జనసేన పార్టీ తోరూర్ మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుంభం మహేష్ కుమార్ గౌడ్, పెద్దవంగర జనసేన మండల అధ్యక్షులు కసిరబోయిన రాజశేఖర్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈదునూరి మహేష్, ఈదునూరి సతీష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా విద్యార్థులకు న్యాయం

**మహబూబాబాద్ /మరిపెడ , విశాల భారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం జీబు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు దృష్టికి నేరుగా విద్యార్థుల సమస్యలు వివరించి ఆ సమస్యల మీద ప్రభుత్వానికి విన్నవించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులని ఏకం చేసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థుల సమస్యల కోసం ధర్నాలు ర్యాలీలు కలెక్టర్ కార్యాలయాలు ముట్టడి అనేకమైనటువంటి పోరాటాలు చేసిన సందర్భంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ విద్యార్థులకు అన్నం ప్లేట్స్ వాటర్ గ్లాస్ స్నాక్స్ కప్పు బెడ్ షీట్ కార్పెట్ నోట్బుక్స్ ఈ సామాగ్రిని ప్రభుత్వం అందించినందుకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున విద్యార్థుల్లోకం తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మెస్ కాట్మోటిక్ చార్జీలు హాస్టల్ విద్యార్థులకు పెంచినప్పటికీ అవి అమలు కావడం లేదు ప్రభుత్వం స్పందించి మేస్ కాస్మోటిక్ చార్జెస్ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు కోరడం జరిగింది ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు పెద్దపీట వేయాలని మరెన్నో సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు అనంతరం వీరబాబు మాట్లాడుతూ మరిపెడ ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు అన్నం ప్లేటు నోట్ బుక్స్ బెడ్షిట్ కార్పెట్ గ్లాసు స్నాక్స్ కప్పు హాస్టల్ వార్డెన్ బాలరాజు ఎస్ఎఫ్ఐ వీరబాబు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు వర్కర్స్ వాచ్మెన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఆర్ఎస్పీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆలెం కోటి**

**మణుగూరు, విశాల భారతి :** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డా. ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఐ.పి.యస్. వి.ఆర్.యస్ పై పరుష పదజాలంతో మాట్లాడిన యన్ . ఆర్ . ఐ బోడ రాజు మాటల్ని పినపాక అసెంబ్లీ ఇంఛార్జి అలేం కోటి తీవ్రంగా ఖండించారు. ఆదివారం మణుగూరు పోలీస్ స్టేషన్ లో బోడ రాజు పై బహుజన సమాజ్ పార్టీ నాయకులు పిర్యాదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలనుండి బహుజనులు అదిపత్యవర్గాల చేతిలో నలిగిపోతూ అభివృద్ధికి నోచుకోకుండా ఆర్థికంగా ,సామాజికంగా వెనుకబాటును చూసి చలించి పోయి తన ఆరున్నర సంవత్సరాల ఉద్యోగాన్ని తృణప్రాయంగా విడిచిపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని విద్య ,ఉద్యోగం , ఉపాధి అంశాలతో పాటు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడానికి రాజకీయాల్లోకి వస్తే కనీస జ్ఞానం లేకుండా దుర్భాషలాడడం హేయమైన చర్య అని హెచ్చరించారు. మా అధ్యక్షులు పై నిరాధార ఆరోపణలు చేసిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ, అసెంబ్లీ కమిటీ జిల్లా కమిటీ అన్ని కమిటీల నాయకులు జిల్లా ఇ సి మెంబర్ పాక వెంకటేశ్వర్లు,అసెంబ్లీ ఇంఛార్జి ఆలేం కోటి, అసెంబ్లీ అధ్యక్షులు బూర్గుల కరుణాకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి యస్ కే సలీమ్ బాబా ,అసెంబ్లీ ప్రచార కార్యదర్శి పీక మల్లికార్జున రావు, అశ్వాపురం మండల అధ్యక్షులు డబ్ల్యు సి యం కుమార్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నియామకం

**భువనగిరి టౌన్, విశాల భారతం :** డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆదేశాల మేరకు బోనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ నియామకాలు నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసారు. ఉపాధ్యక్షులుగా గుమ్మిడేల్లి రమేష్,మైలారం వెంకటేశం,గోవర్ధన్ నాయక్,కొండాపురం గణేష్,బొబ్బలా మినరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఉడుత కార్తిక్,గందమ్మల్ల వెంకటేష్,నల్ల సుదర్శన్, కార్యదర్శులుగా ఎడమ పెంటయ్య,యం.డి ఫకీర్,సిలివెరు నర్సింహ ,రంగ మల్లేష్,భూక్యా రఘునాయక్, ముడుగుల ఆనంద్,చిన్నబత్తిని లూర్ధయ్యా, సహాయ కార్యదర్శులుగా కొండ అబ్బయ్య,పుట్ట కృష్ణ,అన్నెప్పు గణేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# మచ్చలేని మనిషి భీమపాక భూపతి రావు

**ప్రథమ వర్ధంతి సభ లో వక్తలు**

**భద్రాచలం, విశాల భారతి:** స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎమ్మెల్యే భీమపాక భూపతిరావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వక్తలు స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు లు మాట్లాడుతూ ఒక సాధారణ కుటుంబం నుంచి అంచలంచెలుగా ఎదిగిన వారిలో భీమ్పాక భూపతిరావు ఒకరిని నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన. గొప్ప నాయకుడని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వర్గ పోరాటాల బాటలో సుదీర్ఘ ప్రయాణం చేసిన నాయకుడు అని మచ్చలేని మనిషిగా ప్రజల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు భీమ్పాక భూపతిరావు అని వారన్నారు. ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని వారు కొనియాడారు ఈ వర్ధంతి సభలో పట్టణ ప్రముఖులు ప్రజాతంత్ర వాదులు వ్యాపారవేత్తలు వివిధ పార్టీ నాయకులు ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులిగిల్ల యాకయ్య ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో హైద్రాబాద్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సిరెడ్డి.గ్రామ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరినందుకు సంతోషం వ్యక్తం చేసి, కష్టసుఖాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నూకల యాదయ్య, కన్నబోయిన రవి, షీలా రాజు, మోత్కుపల్లి రామచంద్రు, మోత్కుపల్లి రాములు, ఎడేలి ఐలయ్య తదితరులు ఉన్నారు.



మాణికేశ్వరి నగర్ లో టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ అధ్వర్యంలో ఓం గణేష్ తాపీ కార్మిక సేవా సంగం వినాయక మండపం పూజా కార్యక్రమానికి సినీ నటులు,FNCC మాజీ ఉపాధ్యక్షులు,మాజీ అధ్యక్షులు శివాజీ రాజా, సినీ నటులు శ్రీకాంత్ వర్మ సికింద్రాబాద్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆరాధ్య ఫౌండేషన్ఆర్థిక సాయం

**తుంగతుర్తి, విశాలభారతి:** తుంగతుర్తి మండలంలోని మొండికుంట తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన మోడీ సంగీత ఇటీవల కాలంలో థైరాయిడ్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,50కేజీల బియ్యాన్ని అందజేసిన, " తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, నియోజక వర్గ గిరిజన మోక్ష ఇన్చార్జి గుగులోతు జయపాల్ నాయక్, అభిలాష్, ప్రసన్న కుమార్, పోతురాజు సురేష్, జయకృష్ణ, ఉల్లెందుల వెంకన్న, ఆంగోతు వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు నాగు, ఉపాధ్యక్షులు నరేష్ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా రిజర్వేషన్‌లో బహుజనులకు 90 శాతం ఇవ్వాలి

**డీఎస్పీ మండల కన్వీనర్ బీఆర్ సాయికుమార్**

**చౌటుప్పల్, విశాల భారతి :** చౌటుప్పల్ మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ మహిళలకు ఉపకోట ను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మరియు మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. డీఎస్పీ మండల కన్వీనర్ బి సాయికుమార్ మహారాజు మాట్లాడుతూ 33శాతం మహిళా బిల్లులో 90శాతం శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలకు ఉపకోటాని కేటాయించాలని కేటాయించకపోతే దీనివల్ల అధిపత్యంలో ఉన్న దొరల స్థానంలో దొరసానులు పార్లమెంటు అసెంబ్లీకి వెళ్తారు. కావున దీనివల్ల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ యాదవ్ రాష్ట్ర నాయకులు అశోక్ యాదవ్ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్ జిల్లా నాయకులు గాలయ్య మహారాజ్ లింగ స్వామి మహారాజ్ సంజీవ మహారాజ్ రాకేష్ మహేష్ మండల నాయకులు సాయికుమార్ నరేందర్ నరేష్ విగ్నేష్ శ్రీకాంత్ నరేష్సాయి శివ స్వామి లింగస్వామి ధనుంజయ్ శ్రీకాంత్ అనిల్ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

**గరిడేపల్లి, విశాల భారతి :** ఎంబీబీ ఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన క్రాంతి ని కేతన్ సంస్థ చైర్మన్ మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తూముకుంట్ల శివ కి నేరేడుచర్ల క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేరేడుచర్ల క్రాంతినీ కేతన్ సంస్థ చైర్మన్ 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడైన శివ కష్టపడి ఎంబిబిఎస్ సాధించిన ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని సహకారం అందించాలని కోరడంతో మొదటి,ద్వితీయ సంవత్సరం చదువుకు సంస్థ ద్వారా సహకారం అందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సుంకర ప్రదీప్తి,అరిబండి కిరణ్ కుమార్,నిమ్మగడ్డ సుబ్బారావు రాసంసెట్టి రాంబాబు,జగిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయం

- లోక్ సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాశ్ నారాయణ
- చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 100వ ఉచిత మెడికల్ క్యాంప్




**భువనగిరి టౌన్, విశాల భారతి :** పల్లెలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని లోక్ సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ (గ్రీన్ ల్యాండ్) ఫంక్షన్ హాల్ లో చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజకుమార్ దంపతులు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నేటికి 100వ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం సందర్భంగా అభినందన సభ నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ మందికి వైద్యం చేయవచ్చు. దేశములో వైద్య రంగానికి 1.2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో 10 ఖర్చు చేస్తున్నారు. రాజకీయం అనేది మన బతుకు పోరాటం అని, తాత్కాలిక తాయి లలకు ప్రజలు అలవాటు పడి, వారికి ఏమి కావాలో తెలుకో లేకపోతున్నరని అన్నారు.గతములో గుండె వ్యాధికి వైద్యం అమెరికాలో చేసే వారని, ప్రస్తుతం మన హైదరాబాద్ లోనే నెలకు రెండు వందల అపరేషన్ లు చేస్తున్నారని అన్నారు.

ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి కోంచేము ఎక్కువ నిధులు కేటాయిస్తే టెక్నాలజీ వైద్య రంగములో అద్భుతాలు సాధించ వచ్చన్నారు. శ్రీ ఆర్ కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తాను వంద క్యాంప్ లు చేయడానికి సహకరించిన వైద్య సిబ్బంది,ఫ్యామిలీ మెంబెర్స్ కి కృత్షజ్ఞతలు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలతో పాటుగా లీగల్ ఒపినియన్ అందిస్తున్నట్లు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్ లు, పెన్సిల్,నీళ్ళు త్రాగడానికి బోర్ భావి తవించిన్నట్లు తెలిపారు. త్వరలో 3ఎం ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం విశిష్ట అతిథులు డాక్టర్ తిరుమలగిరి రంగయ్య , డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ భార్గవ్ , హోటల్ వివేరా అధినేత సద్ది వెంకటరెడ్డి , దిడ్డి బాలాజీ , బండారు రామ్మోహన్రావు , జడ్జి నాగేశ్వరరావు లు హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ ఛైర్మన్ చావా లింగా రావు, డాక్టర్ ఆశ్లేష, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ జైస్వాల్, అడ్వా కేట్ సిద్ది రాములు , పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి 'ఎర్రబెల్లి'

**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని అతని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రితోపాటు పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, డాక్టర్ రవి రాథోడ్ పి ఆర్ ఓ గజ్జి సంతోష్ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రజక సంఘం సింగరాజుపల్లి గ్రామ కొత్త కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామ రజక సంఘం కొత్త కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. కొత్త అధ్యక్షుడిగా మడిపల్లి అశోక్, ఏకగ్రీవంగా ఎన్నికై ఈ సందర్భంగా మాట్లాడుతూ మన కుల అభివృద్ధికి ప్రభుత్వం సహకారంతో రజక సంఘం కమిటీ హాల్, చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు, మడేల్ అయ్యా మందిరాన్ని పునరావృద్ధి చేయడానికి మనందరం కలిసి ప్రభుత్వంతో ఆర్థిక సహాయం పొంది అభివృద్ధి చేసుకోవాలని మనందరం కలిసి చేద్దామని మనవి చేయుచున్నాను అని అన్నారు. ఈ కమిటీకి ఉపాధ్యక్షుడిగా కాసర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి గా మడిపల్లి రమేష్, కోశాధికారిగా మడిపల్లి శోభన్, సలహాదారులుగా మడిపల్లి నరసయ్య ఆంజనేయులు యాకయ్య యాదగిరి ఇట్టి కమిటీని ఏకగ్రీవంగా గ్రామ రజక కమిటీ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసుకున్నారు.



## రజక సంఘం భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే కు వినతి

**చౌటుప్పల్, విశాల భారతి :** చౌటుప్పల్ మున్సిపాలిటీలో పరిధిలో గల తంగేడుపల్లి గ్రామ రజక కులస్తులకు 6వ వార్డులో 144 గజాల విస్తీర్ణం గల భూమి కలదు తమరు అభివృద్ధిలో భాగంగా మా యొక్క రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని రజకుల అభివృద్ధికి సహకారం అందించగలరని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కేతరాజు గోపాల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆలే నాగరాజు మాజీ సర్పంచ్ ధమకార చారి సామకూర రాజయ్య కేతరాజు అచ్చాలు సామకూర యాదయ్య రావుల ముత్యాలు లింగస్వామి శేఖర్ లింగ స్వామి నాగరాజు రామదాసు జంగయ్య హరీష్ గణేష్నరసింహ జంగయ్య అంజయ్య బుచ్చయ్య పాల్గొన్నారు.



## సింగరాజు పల్లిలో 'స్వచ్ఛతా హి సేవ' లో ఎంపీడీవో సురేష్

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ ఆధ్వర్యంలో మన ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సురేష్ పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామాలు మండలాలు మన తెలంగాణ మొత్తం సుస్థిర స్వచ్ఛత కోసం పల్లె పల్లెలో పక్షోత్సవాలు నిర్వహించి చెత్తరహిత వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్య కార్మికులకు చేయూతనిచ్చి సహకరిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొత్తల విజయకుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, కార్యదర్శి సంపత్ కుమార్, వార్డు మెంబర్స్ జటంకి వీరన్న, జోగు సోమరాజు, గర్దాస్ రాములు, కొంగరి రాములు, అటికం ఎల్లమ్మ, కొండ సరిత, రాపాక సోమనర్సమ్మ, చింతల .రేణుక, పెండెల.పుష్పలత, గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్ వారాల సోమరాజు, వాటర్ మెన్ రాపాక ఉప్పలయ్య సఫాయి రాపాక యాదగిరి, సైదమ్మ, ఎలక్ట్రీషన్ రాజు అంగన్వాడి ఉపాధ్యాయులు కొమ్ము మంగమ్మ, మేకపోతుల రేణుక, చింతల శ్రీలత, సిఎలు దాస గాని మహేశ్వరి, మేడ స్వామి, ఆశా వర్కర్స్ కర్రె మాధవి, రాపాక శారద, బిఆర్ఎస్ నాయకులు ఎన్నం చంద్రమౌళి మరియు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## కేఏ పాల్ పర్యటనను సక్సెస్ చేయండి

**ప్రజాశాంతి పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ పీవీ రావు పిలుపు**

**ఇల్లందు, విశాల భారతి:** ఈ నెల 27న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం,కొత్తగూడెం,భద్రాచలంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు,ప్రపంచ శాంతి దూత కేఏ పాల్ పర్యటనను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్,అధికార ప్రతినిధి పివి రావు పిలుపునిచ్చారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఆశావాహులు దరఖాస్తు చేసుకుంటున్న నేపథ్యంలో ఈనెల 27న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల ఆశావాహులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేఏ పాల్ పాల్గొంటారని,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను స్వయంగా ప్రకటిస్తారని తెలిపారు.అదేవిధంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించడంతో ప్రజలు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు.ప్రజాశాంతి పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ అని అన్నారు.ఈ ఎన్నికల్లో బీసీలకు ప్రజాశాంతి పార్టీ 60 శాతం సీట్లను కేటాయిస్తూ పెద్దపీట వేయబోతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తే నాణ్యమైన ఉచిత విద్య,వైద్యంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణాలను చేపట్టిస్తామన్నారు.ఈ సమావేశంలో బోయి తండ సర్పంచ్ జగదీష్ నాయక్,భూక్య చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.




## అన్నదాన కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి పూజ కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. అన్నదాన దాతగా అంతటి పారిజాత నర్సింహ వ్యవహరించారు.భక్తి భావంతో అందరూ ఉండాలని ఆ విగ్నేశ్వరుడు అందరిని మంచిగా చూడాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వినాయకుడిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ చైతన్య యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్.. కేసిఆర్ మదిలోంచి పుట్టిన వినూత్న ఆలోచన

- ఏ రాష్ట్రంలో కూడా ఎమ్మెల్యేలకు ఇట్లాంటి క్యాంపు కార్యాలయాలు లేవు
- ప్రజలకు పరిపాలన మరింత చేరువయ్యేందుకు ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీస్ లు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని బాల్కొండ మండలంలో ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రూ.6.4 కోట్ల వ్యయం గల పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో రూ.1.90 కోట్లతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ అధికారిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం, బాల్కొండ మండల కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం అదనపు గది నిర్మాణం శంకుస్థాపన (10.4 లక్షలు), వన్నెల్ బి గ్రామం నుండి ధర్మోరా బిటి రోడ్ రిన్వల్ శంకుస్థాపన 1.50 కోట్ల వ్యయం, బాల్కొండ ఎన్ హెచ్ 16 నుండి పడగల్ వరకు వయా వన్నెల్ బి బిటి రోడ్ రిన్వల్ పనుల శంకుస్థాపన 2.50 కోట్ల వ్యయంతో, వన్నెల్ బి పడగల్ గ్రామాల మధ్య స్లాబ్ కల్వర్టు నిర్మాణం 40 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సీఎం కేసిఆర్ మదిలోంచి పుట్టిన వినూత్న ఆలోచన అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఎమ్మెల్యేలకు ఇట్లాంటి క్యాంపు కార్యాలయాలు లేవని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాల్లో సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఈ క్యాంపు కార్యాలయం నుండి పరిపాలన మరింత చేరువయ్యి, మంచి సేవలు అందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, కోట పాటి నర్సింహ నాయుడు, నిజామాబాద్ ఆర్ అండ్ బి ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీవో వినోద్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో గణనాథునికి పూజలు

**ఆమనగల్లు, విశాల భారతి :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాంజనేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి సామల క్రాంతి కుమార్ లావణ్య, సామల క్రిష్ణ రాధిక దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# లక్కీ స్కీం బాధితులకు న్యాయం చేయండి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామ మహిళలు లక్కి స్కింల ద్వారా తమని మోసం చేసి తమకు డబ్బులు తిరిగి ఇవ్వడంలేదని తమ గోడును కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు తమ అధికార బలాన్ని ఉపయోగించి లక్కి స్కింల పేరుతో ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేశారని ఆరోపించారు. తాను రెండున్నర సంవత్సరాల క్రితం హెచ్చరించినా మంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని తెలిపారు. ఇందులో మంత్రి ప్రశాంత్ రెడ్డికి వాటా ఉందా అని ప్రశ్నించారు. తక్షణం భాదితులకు న్యాయం చేయకుంటే కార్యాచరణ తీసుకొని భాదితులతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ నూతన కార్యాలయంను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15 వ డివిజన్ సూరజ్ నగర్ లో బి ఆర్ ఎస్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించి, సిగురు రేణుక రవి ని పార్టీలోకి ఆహ్వానించి, డివిజన్ ఇంచార్జీ గా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బోడుప్పల్ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని 15 వ డివిజన్ నూతన డివిజన్ ఇంచార్జీ సిగరు రేణుక రవి ఇంటివద్దనే కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని దీంతో ప్రజల కు చేరువగా ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు, మైనార్టీ సోదరాసోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితి నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలని సీతాఫల్మండి డివిజన్ బిజెపి అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు కోరారు. ఈ మేరకు మండపంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురిని శాలువతో సత్కరించారు.



# చిగురుమామిడిలో వినాయక మండపం వద్ద అన్నదానం

- అన్నదానం ఏర్పాటు చేసిన మాజీ ఉపసర్పంచ్ తెరాల రజిత కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు.

**చిగురుమామిడి,విశాలభారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని మొక్కులు చెల్లించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఉపసర్పంచ్ తేరాల రజిత అంజని ప్రసాద్, అమర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ మెంబర్ పెసరి శ్రీనివాస్,ముద్రవేణి కుమార్, పొన్నం సతీష్,బొల్లి సునీల్ కుమార్,కీసర ప్రవీణ్ కుమార్, పొన్నం రాజు,మల్లం సతీష్,పొన్నం మనోహర్,పొన్నం అజయ్,పెసర శ్రీను,పొన్నం అరవింద్,గందె సాయి,వేల్పుల రాజు,మల్లం సదానందం,చెరుకు శ్రీనివాస్, పొన్నం రాములు,మారుపాక అభిలాష్, చిగురుమామిడి పాలకేంద్రం చైర్మన్ పన్యాల శ్రీధర్ రెడ్డి,చిగురుమామిడి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెరుకు సంజీవ్,పొన్నం వెంకట్ రాజయ్య, పొగాకుల రమేష్ పాల్గొన్నట్లు సునీల్ చెప్పారు.

## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు,

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

- టీజేయస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్



**ఓయూ,విశాలభారతి:** స్వరాష్ట్రంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియను కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితికి కేసీఆర్ ప్రభుత్వం దిగాజర్చిందని టి జె ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డ నుండి ఉద్యోగాల భర్తి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల కాలం గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ సక్రమంగా జారీ చేసి, ఉద్యోగాలు భర్తీ చేసి నియామక పత్రాలు ఇచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులకు పరీక్ష పేపర్లను టి ఎస్ పి ఎస్సి ద్వారా అమ్మకాలకు పెట్టిన సందర్భంగా విద్యార్థి, నిరుద్యోగుల ఆందోళనకు తలొగ్గి నాడు గ్రూప్ 1 ప్రీలీమ్స్ పరీక్షను రద్దు చేస్తే,నేడు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను సక్రమంగా నిర్వహించక, కనీసం బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేయకుండానే పరీక్ష నిర్వహించడం వల్ల నిరుద్యోగులు ఆందోళనకు గురై కోర్టుకు వెళితే ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని గుర్తించిన న్యాయస్థానం మరోసారి గ్రూప్ వన్ పరీక్షను రద్దు చేసిందని అన్నారు ఉద్యోగాల భర్తీ విషయంలో కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణినికి ఈ ఘటనలు ఉదాహరణలు అని అన్నారు. అలాగే మూడున్నర లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని,లక్షల రూపాయలను ఖర్చు పెట్టుకుని కోచింగ్ లకు వెళ్లిన నిరుద్యోగులకు ప్రభుత్వమే బాధ్యత వహించి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పరీక్షను నిర్వహించిన దానికి అదనంగా 270 ఓఎంఆర్ షీట్ లు ఎక్కడి నుండి వచ్చాయో, కనీసం ఓఎంఆర్ షీట్ ల మీద అభ్యర్థి ఫోటో ఎందుకు ముద్రించ లేదో TSPSC చైర్మన్ జనార్ధనరెడ్డి,కార్యదర్శి అనిత రామ చంద్రన్లు, సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ గోల్ మాల్ వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యుల హాస్తం ఉందని ఆరోపించారు సమగ్రంగా టి ఎస్ పి ఎస్సి ని ప్రక్షాళన చేసిన తరువాతనే నియామకల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు.



# దుద్దెనపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు ఘన సన్మానం.
- ఒకే వేదికపై 25ఏండ్లకు 60మంది పూర్వ విద్యార్థుల కలయిక.


**సైదాపూర్,విశాలభారతి:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19971998వ పదో తరగతికి చెందిన 60మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటో లు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు .ఈ కార్యక్రమంలో గురువులు ప్రభాకర్,చంద్రమౌళి,కనకయ్య,

రాజయ్య,పూర్వ విద్యార్థులు డాక్టర్ బత్తుల రాజు,డాకర్ శ్రీనివాస్,కుమార్,శ్రీనివాస్,కాశవేన రవీందర్,సురేందర్ రెడ్డి,మాలతి, స్వప్న,లత, శారద,రజిత, వెంకటయ్య,శ్రీనివాస్,తిరుపతి, అన్వార్,రమేష్,సుజాత, మురళి,లలిత కాజా,తదితరులు పాల్గొన్నారు.



# సోలిపురంలో ఘనంగా అన్నదానం

**పాలేరు, విశాల భారతి:** పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మూడు రోజులుగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పర్యటించి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక్కో విగ్రహానికి రూ. 10,000 అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోని ఆదివారం సోలిపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఏడు గణేష్ మండలాల్లోని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒక్కో విగ్రహానికి 10,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అదే రోజు కందాల ఉపేందర్రెడ్డి చిన్న కూతురు దీప్తి పుట్టిన రోజు కావడంతో సోలిపురం గ్రామస్తులు బొంబాయి రవ్వతో పుట్టిన రోజు నిర్వహణకు ప్రత్యేకంగా చేసిన కేకు ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేక కేకుతో జన్మదిన వేడుకలను జరిపిన అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన కందాల దీప్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందాల దీప్తి మాట్లాడుతూ నేను ఇప్పటివరకు జరుపుకున్న పుట్టినరోజు వేడుకల్లో ఈ వేడుక చాలా ప్రత్యేకమని పెద్ద పెద్ద బేకరీలలోనే కేకులు అందుబాటులో ఉంటాయని ఈరోజుల్లో నాపై అభిమానంతో ఎంతో శ్రమించి ఇలా కేకును తయారు చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చిందని నిర్వాహకులని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, సోలిపురం సర్పంచ్ హలవత్ జ్యోతిశ్రీను, పైనంపల్లి సర్పంచ్ శ్రీను నాయక్, కాకరవాయి సర్పంచ్ మౌనిక శ్రీనివాస్, పైనంపల్లి ఎంపీటీసీ శంకర్ నాయక్, సోలిపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు మిట్టకోల రమేష్, సంగెం వీరయ్య, కొండారి కోటయ్య, ఉపేంద్ర చారి, బ్రహ్మచారి, భక్తులు పాల్గొన్నారు.



# బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహమ్మద్, జాకీర్, ఉప సర్పంచ్ మరాఠి కృష్ణ, రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్ ను మల్లేశ్ అనే బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రమాదానికి గురైన వ్యక్తులకు సహాయం అందించడమే లక్ష్యంగా క్లిష్టమైన వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు ఆరోగ్యం పాలిట సంజీవినిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును అందిస్తుందని.. మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని.. నిరుపేదలైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్ లు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బిల్ల యాదవ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు మొలుగురి. రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన. గిరి యాదవ్,బిఆర్ఎస్ నాయకులు దుద్దుల. సత్తయ్య,పులిపంపుల.భాస్కర్, ఎండీ షబ్బీర్, చింత పరశురాములు, బెజటి సోమయ్య, మరాఠీ కొండయ్య, లింగాల హరీష్, గుండు సోమేశ్వర్, గుండె మహేందర్, చింత ఉపేందర్, చింత శేఖర్, చింత యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి ఉత్సవాలు

**వేలంలో గణపతి లడ్డు దక్కించుకున్న రాపోలు నరేష్**



**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ భార్గవ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా గణపతి లడ్డూని రాపోలు ఎల్లయ్య పద్మ కుమారుడు రాపోలు నరేష్ దంపతులు రూ.50వేలకి వేలంలో సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ భార్గవ గణేష్ యూత్ దాదాపు 30 సంవత్సరాల నుండి వినాయక ఉత్సాహాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వేలంపాటలో ఈ లడ్డు తీసుకోవడం తో కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల యొక్క ప్రగాఢ నమ్మకం అని ఈ సారి లడ్డు నాకు దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాసోజు సైదాచారి తీగుళ్ల లింగయ్య ఐతరాజు రవి రాపోలు ఆంజనేయులు తీగుళ్ల శ్రీను రాపోలు సత్యనారాయణ రాపోలు పరమేష్ రాపోలు నరేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ 'కడియం' ను కలిసిన రజక సంఘం నాయకులు

**జఫర్ గడ్, విశాల భారతి :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆదివారం జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని తిమ్మంపేట సర్పంచ్ మంద మల్లయ్య ఆధ్వర్యంలో రజక సంఘ కులస్తులు పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా రజకులు వారి కుల దైవ గుడి నిర్మాణానికీ ఆర్థిక సహాయం కోరగా,తమ వంతు ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సిరికొండ మడెల్, నారాయణ,కోమురెల్లి, సమ్మయ్య,చాగంటి రాజ్ కుమార్,వెంకటయ్య, నాగరాజు,పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల రవి, నర్సింగోజు స్వామి,మంద యాదగిరి,మైనార్టీ ఉపాధ్యక్షులు షరీఫ్,ముస్కు రవీందర్,ప్రైమరీ పాఠశాల ఛైర్మన్ కుంభోజి మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలనేది సీఎం కేసీఆర్ ధ్యేయం

- దేశంలోనే ఎక్కడా పేదల కోసం డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం లేదు
- అర్హులైన పేదవారికి ఉచితంగా ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తుంది

బాల్కొండ,విశాల భారతి: బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలంలో సుమారు 24కోట్ల విలువైన పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. బాబాపూర్ హైవే నుండి పురానిపేట్ వరకు బైపాస్ రోడ్ 3కోట్ల వ్యయం, బాబానగర్ కాలనీ నుండి కుప్కాల్ వరకు బిటి రోడ్ రిన్వల్ 1.70 కోట్ల వ్యయం, బాబాపూర్ శ్రీ హనుమాన్ దేవాలయం కళ్యాణ మండపం శంకుస్థాపన 50 లక్షల వ్యయం, హెల్త్ సబ్ సెంటర్ పనుల శంకుస్థాపన 20 లక్షల వ్యయంతో పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుమారు 18 కోట్ల వ్యయంతో నిర్మించిన భీమ్‌గల్ పట్టణ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. 288 ఇండ్ల సముదాయానికి మంత్రి కేసీఆర్ కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలనేది సీఎం కేసీఆర్ ధ్యేయమని మంత్రి వేముల అన్నారు. దేశంలోనే ఎక్కడా పేదల కోసం డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం లాంటిది లేదన్నారు. అర్హులైన పేదవారికి పూర్తి ఉచితంగా ప్రభుత్వమే 100 శాతం సబ్సిడీతో ఇల్లు కట్టించి ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించి ఇయ్యలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవని ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వారు ఇచ్చే హామీలు అమలు చేసి ప్రజలను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ &వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ మధు శేఖర్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### శాంతియుత వాతావరణంలో

## పండుగలు జరుపుకోవాలి

- ఎస్సై వెంకట్ రెడ్డి

**గరిడేపల్లి,విశాలభారతి:** శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎవరు వృధా చేయకుండా అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమం లో నరసింహ రెడ్డి శ్యామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అంగన్వాడి ఉద్యోగుల వినూత్న నిరసన

- మోకాళ్లపై నిల్చుని కళ్ళకు గంతలు కట్టి నిరసన
- తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టిన అంగన్వాడి ఉద్యోగులు ఆదివారం వినూత్నంగా మోకాళ్లపై నిల్చుని కళ్ళకు గంతలు కట్టి దండం పెడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు తక్షణమే పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సిఐటియు జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య డిమాండ్ చేశారు. 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వస్తే అంగన్వాడి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తానని ఇప్పటివరకు మభ్యపెడుతూ వచ్చిందని, ఇకనైనా ప్రభుత్వము వెంటనే జాయింట్ యాక్షన్ కమిటీని పిలిచి చర్చలు జరిపి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. తక్షణమే ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పద్మ, కార్యదర్శి అనసూయమ్మ, ఉపాధ్యక్షురాలు పద్మ మండల కమిటీ సభ్యులు సంధ్య, అలివేలు, సబిత, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ ఉద్యోగులు ఆయాలు ధనలక్ష్మి, రజిత, అలివేలు, సువర్ణ, జ్యోతి, రుకియా, శ్రీదేవి, నూర్ బి, ఖాజాబీ, లక్ష్మమ్మ, రాములమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఖేడ్ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ ఖేడ్ ప్రాంతంలో అనేక వనరులు పాలకుల చిత్తశుద్ధి లేకనే వాటిని వినియోగించడం లేదని అన్నారు. "అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని" అన్నట్లు ఈ ప్రాంత పరిస్థితి తయారైందని అన్నారు. సమగ్ర అభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయడం, మినీ యూనివర్సిటీ రైల్వే లైన్, జాతీయ రహదారి, పూర్తి వైద్యం ప్రజలకు అందుబాటులోకి తేవడం వంటివి పూర్తి చేయాలని.. ఇది పూర్తి కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖేడ్ ప్రాంతానికి 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, నాయకులు కొటారి నర్సింలు, అరుణ్ కాన్సిరాం, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో నేడు గడపగడపకు కాంగ్రెస్

- పాల్గొనున్న ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి



**ఆమనగల్లు, విశాల భారతి:** కాంగ్రెస్ విజయభేరి సభలో ఎఐసిసి సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు 6గ్యారెంటీ హామీ పథకాలని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కాగా ఈ పథకాలను గడపగడపకు తీసుకోని వెళ్లాలనే పిలుపు మేరకు ఆకుతోటపల్లిలో సోమవారం ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గడపగడపకు కార్యక్రమము చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ తెలిపారు.



## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీలో బుధినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరునికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చలిచీమల సతీష్, కమిటీ సభ్యులు ఎకుల కార్తిక్, జంతుక శివ, వస్పుల కృష్ణ, గోరటి భరత్, లందం రాఘవేందర్ సర్గిగిమల్ల రాజశేఖర్, శంపూరి గణేష్, పసుల హరీష్, జంతుక వినయ్, చింటు, జంతుక రాకేష్ కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడికి పద్మశాలి సంఘం సన్మానం

**సైదాపూర్, విశాల భారతి:** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొండ గణేష్ ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం సభ్యులు గజమాలవేసి శాలువాతో సన్మానించిచారు. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటే ఉండి ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కనుకుంట్ల విజయ్ కుమార్, నారాయణ, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విప్లవ్, మల్లేశం, అశోక్, రవి, ప్రభాకర్, సాగర్, అనిల్, గుండేటి వెంకటేశ్వర్లు, జానకి రాములు, వెంకటెశం, వెంకటపతి, రజినికాంత్, రాజు, మొగిలి, రవి, శ్రీనివాస్, రమేష్ వివిధ గ్రామాల పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.



## విగ్నేశ్వరుడిని దర్శించుకున్న పీసీసీ సభ్యులు శ్రీనివాస్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గపెద్ద శంకరం పేట్ మండల్ గ్రామంలో దుర్గమ్మ టెంపుల్ కాలనీలో గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడిని రాజేష్, యువకుల ఆధ్వర్యంలో పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కె శ్రీనివాస్ కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణాఖేడ్ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైహింద్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాందాస్, వార్డు మెంబర్ భాగయ్య, భాను గౌడ్, గణేష్ రాథోడ్, నారాయణాఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్, ఉపసర్పంచ్ గంగయ్యస్వామి, pacs డైరక్టర్ బస్వారాజ్ ఇతరులు పాల్గొన్నారు.



## ఎస్సి, ఎస్టి కమిషన్ సభ్యుడు ప్రవీణ్ ను సన్మానించిన ఏమాజి

**బెల్లంపల్లి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ సభ్యులుగా ఇటీవల నియమితులైన బెల్లంపల్లికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రంధాలయ సంస్థ జిల్లా ఛైర్మెన్ రెనికుంట్ల ప్రవీణ్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి కొయ్యల ఏమాజితో పాటు ఇతర నాయకులు ఆయన ఇంట్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమ బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం అని తెలిపారు. ఎస్సి, ఎస్టి కులాలకు అన్యాయం జరగకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని మండపం వద్ద మహా అన్నదానం

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల గణేష్ మండలి వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని గోశాల బుచ్చయ్య భారతి, విజయభాస్కర్ రసజ్ఞ ప్రారంభించారు. భక్తులు గణేష్ మండప ఆవరణలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు కొత్త పద్మనాభరెడ్డి జ్ఞాపకార్థం మండపానికి సంబంధించిన భక్తులకు సౌండ్ సిస్టం బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, కారోబర్ నర్సింగోజు శ్రీనివాస్, భక్త బృందాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన యాత్రలో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:** గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో వినాయక నిమజ్జనంలో పాల్గొని మహారాష్ట్ర సాంప్రదాయ భజన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వాసర్ గ్రామానికి చెందిన బాల్ రెడ్డి, హనుమారెడ్డి, పండరి, పండగరావు, పాండురంగని భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య సూత్రాలకు ప్రతీకగా పండగలు



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి సగర.ముషీరాబాద్,విశాల భారతి: మనం ప్రతినిత్యం పాటించే సంప్రదాయాలు జరుపుకునే పండుగలు ఆరోగ్య సూత్రాలకు ప్రతికలేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి సగర పేర్కొన్నారు. ఈ మేరకు ముషీరాబాద్ లోని మండపంలో నెలకొల్పిన గణనాథులకు పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.పూర్వీకులు నిర్దేశించిన ప్రతి పర్వదినాలలో పాటించే సంప్రదాయాలన్నీ సమాజాహితం కోసమే రూపొందించారని తెలిపారు.

# మహిళా హక్కుల రక్షణ, భద్రతా భరోసా కోసం ఛలో ఢిల్లీ

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి పిలుపు



**నల్గొండ, విశాల భారతి:** మహిళా హక్కుల రక్షణ భద్రత భరోసా కై అక్టోబర్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం సక్సెస్‌చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ భాస్కర్ టాకీస్ వద్ద జీపు ప్రచార జాత సభను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ 33 శాతం బిల్లు ఆమోదం లభించిందని, వెంటనే అమ్మల్లోకి తీసుకురావాలని డిమాండ్‌చేశారు. రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానుకోవాలని చిత్తశుద్ధితో జరిగే అసెంబ్లీ తదుపరి పార్లమెంటు లో అమలు చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని అన్నారు. మహిళలపై రోజురోజుకు హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు తీవ్రతరమైపోతున్నాయని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా మహిళల రక్షణకై మార్పు రాలేదన్నారు. పార్లమెంటు వేదికగా మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందిస్తున్నా ఆచరణలో ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. బేటి బచావో బేటి పడావో అని చెప్తున్న బిజెపి ప్రభుత్వం నేరగాళ్లకే కొమ్ముకాస్తుందన్నారు. అత్యాచారాలకు లైంగిక వేధింపులకు పాల్పడేవారిలో బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి వారే అగ్రస్థానంలో ఉన్నారన్నారు. మహిళల పై జరుగుతున్న వివిధ రకాల దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పనులు సంవత్సరానికి రూ.200 రోజులు కల్పించి 600 వేతనాలు ఇవ్వాలన్నారు కేరళ తమిళనాడు ప్రభుత్వాల మాదిరిగా ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు సబ్సిడీ ధరలకు అందించాలని కోరారు ఇంటి జాగాలేని పేదలకు 125 గజాల భూమి ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు రాష్ట్ర 5 లక్షలు ఇవ్వాలని కోరారు. మహిళా హక్కుల కోసం పోరాడుతున్న అతి పెద్ద మహిళా సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల పట్ల జరుగుతున్న వివిధ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మహిళల ను రక్షించుకోవడం కోసం,మరిన్ని హక్కులను సాధించుకోవడం బలమైన ఉద్యమాలను నిర్మించింది అన్నారు. అందులో బాగంగానే అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి నిర్వహిస్తున్నామని ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని ప్రభావతి పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛా స్వాతంత్యాలను కాపాడడం కంటే వారి హక్కులను ఏలా కాలరాయాలో బిజెపి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు చుక్కలంటాయని గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు పెరిగిపోయాయి అన్నారు. ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఈ జీపు ప్రచార జాత కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి పాతూరి గోవర్ధన జిల్లా కమిటీ సభ్యురాలు గోలి వెంకటమ్మ బొల్లేపల్లి మంజుల ఎండి సుల్తానా జంజిరాల ఉమా చిన్నపాక మంజుల తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు ప్రజల సుఖ సంతోషాలే 'పొంగులేటి' లక్ష్యం

- పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** పాలేరు ప్రజలు సుఖ సంతోషాలే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యమని పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి , ఎర్రగడ్డ , గోపాలపురం, తిమ్మక్కపేట, తెట్టెలపాడు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామాల్లో గణేష్ విగ్రహ ఉత్స కమిటీలకు పూజా సామాగ్రి కోసం రూ.5,000 చొప్పున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. మొదట కొక్కిరేణి స్టేజీ వద్ద శీనన్న అభిమానులు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు సుమారు 200 బైకులతో ర్యాలీ నిర్వహించారు. మొదట గ్రామంలో గణేశుడికి పూజలు నిర్వహించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి బెల్లం శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు ప్రజల కష్టాలు తొలగిపోవాలని ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణేష్ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోతున్నారన్న సమాచారంతో శీనన్న అభిమానులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి పోటీ చేస్తారని అభిమానులు ఎంతో ఉత్సాహంతో భారీ ఎత్తున ప్రజలు పార్టీలకు అతీతంగా గణేష్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చామకూరి సురేందర్, ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, తిమ్మక్కపేట సర్పంచ్ చుంచు రాములు, తిమ్మకపేట మాజీ సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్లు, పిండిప్రోలు మాజీ సర్పంచ్ తాతా బిక్షమయ్య, కర్నాటి శ్రీనివాసరావు, బత్తుల రవికుమార్, మట్టపల్లి చంద్రారెడ్డి, యన్నం సుధాకర్ రెడ్డి, జాల కిరణ్, పోట్ల వరప్రసాద్ పత్తి నాగేశ్వరరావు, గడ్డి కొప్పుల వినోద్ ఆలస్యం నరేందర్, యరగాని లాలయ్య, వడ్డే హరీష్ దొడ్డ గురవయ్య, రావూరి యాకూబ్ రావు, కొలిచలం వెంకటేశ్వర్లు, గుగులోత్ వీరన్న, పుసులూరి సురేష్, టెంకటి నాగేశ్వరరావు, చామకూరి నరసయ్య వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## కొనపాక సైదులు మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటు

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్

**శాలిగౌరారం, విశాలభారతి :** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కొనపాకుల ఎల్లమ్మ భర్త కొనపాకుల సైదులు 12 వ వర్ధంతిని ఆదివారం గ్రామంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ కొనపాకుల సైదులు పార్టీ కోసం నిరంతరం పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర లింగయ్య, మాజీ ఎంపీటీసీ కోన పాకుల ఎల్లమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు బిక్షం ,రంగు రాములు, బొడ్డు సోమలింగయ్య, కుర్ర కరుణాకర్, పగిడి రామలింగయ్య , పాకాల సతీష్ దేవనబోయిన సైధులు ,కట్లకుంట్ల రమేష్,కప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ నామ ప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**తిరుమలయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలేం మండలం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్ గారి తల్లి వెంకటరావమ్మ గారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై,వారి స్వగృహం పాపాయిగూడెం లో నామ వెంకటరావమ్మ, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, అనంతరం ఇటీవల మరణించిన పిడియాల సీతారాములు, కుటుంబాన్ని పరామర్శించి ,ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పరికపల్లి శేఖర్ డిసిసిబి వైస్ చైర్మన్ చామకూరి రాజు, నాతి సత్యం, దూదిమెట్ల శ్రీను, పసాలది ముత్తయ్య, చామకూరి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29న తుంగతుర్తిలో ఆస్పత్రికి శంకుస్థాపన

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న

**శాలిగౌరారం, విశాల భారతి :** ఈ నెల 29న తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న అన్నారు. ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలో బీఆర్ ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శాలిగౌరారం మండల గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన బిఆర్ ఎస్ శ్రేణులు తరలిరావలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వయ్య , గుండా శ్రీనివాస్, తాళ్లూరి మురళి , చాడ హతీష్ రెడ్డి, చామల మహేందర్ రెడ్డి , నూక సత్తయ్య, జరిపోతుల చంద్రమౌళి, కంబాలపల్లి కృష్ణ, మామిడి రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీశ్‌రావు పర్యటనను సక్సెస్ చేయాలి

- బీఆర్ఎస్ నాయకుడు గుజ్జ యుగంధర్ రావు

**తుంగతుర్తి, విశాల భారతి:** ఈనెల 29న తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జ యుగంధర్ రావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిశోర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు, కల్వర్టు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. మండలం నుంచి 4వేల మందికి పైగా జన సమీకరణకు తీసుకెళ్ళేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు ప్రజలు నమ్మొవద్దని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మొదటగా అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపిపి గుండగాని కవితరాములు గౌడ్ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు దొంగరి శ్రీనివాస్, కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఐలమ్మ జయంతి వేడుకలు వాడ వాడల నిర్వహించాలి

- చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్
- 'విప్లవాల ఆస్తివమ్మా.. ఐలమ్మ' పాట వీడియో చిత్రీకరణ

**చండూర్ , విశాల భారతి:** 'విప్లవాల ఆస్తివమ్మా చాకలి ఐలమ్మ' పాట వీడియో చిత్రీకరణ ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్‌నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ముందుగా ఐలమ్మ ఫొటోకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ .. విసునూరు దేశ్‌ముఖ్‌లపై తిరుగుబాటు జెండా ఎగరేసిన చాకలి ఐలమ్మ దొర భూస్వాములకు సింహస్వప్నంగా మారిందన్నారు. దొరలు ఆక్రమించుకున్న వేల ఎకరాల భూములు పేద ప్రజలకు పంచిన ధీర వనిత అన్నారు. ఐదారిలో అడుగులు వేస్తూ సంత్ గాడ్గేబాబా(స్వేచ్ఛ బాబా)బాటలో సాగుదామని శంకర్‌పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 26న చాకలి ఐలమ్మ 128 వ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జయంతి ఉత్సవాలు నిర్వహించి ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ చిత్రీకరణ కార్యక్రమంలో ఐలమ్మ పాత్ర కులుకులపల్లి రాధిక, దేశముఖ్ గా అయితరాజు లక్ష్మణ్, వివిధ పాత్రల్లో పగిళ్ల సందీప్, కొలుకులపల్లి కొండల్, రంజాన్, నెర్మట శంకర్, మల్లేశ్, కస్తాల వెంకటయ్య, కాసారపు హనుమంతు, తిరుపతయ్య, అశోక్, సిద్ధిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**కోదాడ, విశాల భారతి:** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోదాడ అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ కొండ రాంబాబు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 700 మందికి బిపి, షుగర్ తో పాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ కొండ రాంబాబు మాట్లాడుతూ కోదాడలోని బైపాస్ పక్కన గల తమ వైద్యశాలలో 10 రూపాయలకే ఓపి చూస్తున్నామని కోదాడలో అత్యాధునికమైన వైద్య పరికరాలను తీసుకొచ్చి కార్పొరేట్ వైద్యాన్ని కోదాడ ప్రజలకు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారని అన్ని వసతులు కూడా ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, డాక్టర్ గాయత్రి, అంబేద్కర్ సిద్దార్థ, వినీల్, శ్వేతా, ప్రాశాంతి, జగదీష్, నరేందర్, సాగర్, శ్రీకాంత్, భాస్కర్, నాగేశ్వరరావు, మోహన్ పాల్గొన్నారు.

## ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా అంజయ్య



**శాలిగౌరారం, విశాలభారతి:** వీరనారి చిట్యాల ఐలమ్మ 128వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా శాలిగౌరారం వాసి తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాందారి అంజయ్య నియామకమయ్యారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ పోరాటం యావత్ తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆమె స్ఫూర్తిని యావత్ సమాజానికి తెలియజేయటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతిని గత రెండు సంవత్సరాలుగా అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అందుకు రజక ఉద్యోగుల సంఘం తరపున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. నియామకానికి సహకరించిన జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్, ఎమ్మెల్సీ బసవ సారయ్య , రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు



## విద్యను ప్రైవేటీకరణ చేసేలా న్యూ ఎడ్యుకేషనల్ పాలసీ

**కోదాడ, విశాల భారతి:** ఫెడరల్ కు విఘాథం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని టీఎస్ యూటీఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు టీఎస్ యూటిఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ మచ్చ రామకృష్ణ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానాన్ని తెస్తున్నాయని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు షరతులతో అని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో నియామకాలను చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా కేవలం 5086 పోస్టులకు మాత్రమే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో ప్రభుత్వం ఒకసారి మాత్రమే డీఎస్సీ నిర్వహించి 8000 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి నాలుగు లక్షల మంది ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రైవేట్ పెన్షన్ సంస్కరణలతో పాత పెన్షన్ విధానం 2004 నుండి రద్దుచేసి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల హక్కు పెన్షన్ విధానాన్ని కాల రాస్తుందన్నారు. సిపిఎస్ రద్దు కోసం టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు యుటిఎఫ్ ఐక్య ఉద్యమాలు చేస్తుందన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు హెల్త్ కార్డులు తెలంగాణ ఇంక్రిమెంట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఎస్ యుటిఎఫ్ పోరాటంతోనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలయాయని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం చారిత్రాత్మక అవసరంగా కుటుంబ సంక్షేమ నిధి పథకం ఒకరి కోసం అందరం అందరి కోసం ప్రతి ఒక్కరు అనే నినాదంతో మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు ఈ నిధి ద్వారా ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సంక్షేమ నిధి ప్రారంభించిన అనతి కాలంలోనే 6000 మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరారు అన్నారు. అనంతరం మచ్చ రామకృష్ణ కుటుంబానికి కుటుంబ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మచ్చ రామకృష్ణ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు టీఎస్ యుటిఎఫ్ పక్షాన అండగా ఉంటామన్నారు. జిల్లా కార్యదర్శి ఎం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎం రాజశేఖర్ రెడ్డి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి నాగమణి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, జిల్లా కోశాధికారి వెంకటయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యాకయ్య ,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, లక్ష్మీనారాయణ, టీఎస్ యుటిఎఫ్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తో రైతు మృతి



**ఆమనగల్లు, విశాల భారతి:** కరెంట్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల కృష్ణయ్య (56) ఆదివారం మంగళపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్ద కరెంటు మోటారు పెట్టడానికి వెళ్లి కరెంటు షాక్ కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బలరాం తెలిపారు.

# విరాట్ కోహ్లీ బయోపిక్ చేసే ఛాన్స్ వస్తే తప్పకుండా చేస్తా



రామ్ పోతినేనికి తెలుగులో మాత్రమే కాదు, హిందీలోనూ చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన సినిమాలు డబ్బింగ్ చేయగా మిలియన్ & మిలియన్స్ వ్యూస్ వచ్చాయి. తెలుగులో తన పాత్రలకు రామ్ స్వయంగా డబ్బింగ్ చెబుతారు. మరి, హిందీలో? ఆయనకు సంకేత్ మాత్రే డబ్బింగ్ చెబుతున్నారు. హిందీలో డబ్బింగ్ అయ్యే హాలీవుడ్ హీరోలకు, తెలుగు నుంచి అల్లు అర్జున్‌కు కూడా ఆయన డబ్బింగ్ చెబుతున్నారు. ఈ నెల 28న 'స్కంద' పాన్ ఇండియా రిలీజ్ కానున్న నేపథ్యంలో రామ్ పోతినేనిని సంకేత్ మాత్రే ఇంటర్వ్యూ చేశారు.

**సంకేత్ : సార్... స్క్రీన్ మీద మీరు కనిపిస్తారు. కానీ, వాయిస్ వేరొకరిది ఉంటుంది. మీకు ఎలా అనిపిస్తుంది?**

**రామ్:** నా వాయిస్ విషయంలో నేను చాలా పర్టిక్యులర్ గా ఉంటాను. నాకు మొదట హిందీ డబ్బింగ్ మార్కెట్ మీద అంత అవగాహన లేదు. నేను 2016లో ముంబై వెళ్ళా. ఎయిర్ పోర్టులో 55, 60 ఏళ్ళ వయసు ఉన్న ఒక వ్యక్తి వచ్చి నా నటన గురించి, సినిమా గురించి చెబుతున్నారు. 'మీకు నేను ఎలా తెలుసు?' అని అడిగా. ఏదో టైటిల్ చెప్పారు. సారీ, ఆ సినిమా కాదని చెప్పేశా. నేను తెలుగు హీరోనని చెప్పా. నన్ను వేరే హీరో అనుకుంటున్నారని అన్నాను. ఆయనేమో మీ సినిమాలు చూశానని చెబుతున్నాడు. తర్వాత హిందీలో నా సినిమా డబ్బింగ్ అయితే చూశారని తెలిసింది. తెలుగు సినిమాలు హిందీలో డబ్బింగ్ చేస్తే కొంత మంది చూస్తున్నారని అర్థమైంది.

**సంకేత్ : కొందరు కాదు సార్! చాలా మంది చూస్తున్నారు. మీ సినిమాలకు హిందీలో 200, 300 మిలియన్ వ్యూస్ ఉన్నాయి. ఐ ఫోన్ కొత్త మోడల్ ఎప్పుడు వచ్చినా సరే 'ఇస్మార్ట్ శంకర్'లో డైలాగ్ వైరల్ అవుతుంది.**

**రామ్ :** తెలుగులో ఆ డైలాగ్ లేదు. హిందీలో యాడ్ చేశారు. నేను ఆ క్లిప్ పూరి జగన్నాథ్ గారికి పంపించా. ఎలా ఇంప్రవైజ్ చేశారో చూడమని చెప్పా. నాకు ఆ డైలాగ్ బాగా నచ్చింది.

**సంకేత్ : మీ ఫస్ట్ పాన్ ఇండియా రిలీజ్ ఇది. ఎలా ఉంది?**

**రామ్:** చాలా మంది రిలీజ్ గురించి అడుగుతున్నారు. ఇది బాలీవుడ్ సినిమా అంటున్నారు. ఒక్కటి చెప్పాలి... 'స్కంద' బాలీవుడ్ సినిమా కాదు, తెలుగు సినిమా! మేం తెలుగులో తీశాం. హిందీ ప్రేక్షకులు నా మీద ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. మేం థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమాలు తీస్తాం. యూట్యూబ్, మొబైళ్లలో కాకుండా హిందీ ప్రేక్షకులకు కూడా ఆ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని 'స్కంద'ను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం.

**సంకేత్ : మీకు హిందీ సినిమాలు అంటే ఎంత ఇష్టం? మీరు చూసిన మొదటి హిందీ సినిమా ఏది?**

**రామ్ :** మా తాతయ్య గారు ఆర్మీలో పని చేశారు. మా అమ్మ కశ్మీర్, అస్సాంలో పెరిగారు. ఇంట్లో ఎక్కువ హిందీ మాట్లాడతారు. ఇప్పటికీ మా అమ్మను మావయ్య 'దీదీ' అని పిలుస్తారు. నా చిన్నప్పటి నుంచి ఇంట్లో హిందీ పాటలు వింటూ పెరిగా. నా చిన్నప్పుడు 'దిల్ వాలే దుల్హనియా లేజాయేంగే'లో 'తుఝే దేఖా...' ఫేవరేట్.



# బుట్టబొమ్మకి బిగ్ ఛాన్స్

టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలు అందరితో కూడా నటించిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. ఒకానొక సమయంలో స్టార్ హీరోలకు సైతం డేట్స్ ఇవ్వలేనంత బిజీగా కెరియర్ ని కొనసాగించిన హాట్ బ్యూటీ పూజా హెగ్డే ప్రస్తుతం చేతిలో ఒక్క ఆఫర్ కూడా లేక పోవడంతో దిక్కులు చూడాల్సిన పరిస్థితి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమాలో హీరోయిన్ గా ఎంపిక అయి కొన్ని రోజులు షూటింగ్ లో కూడా పాల్గొన్న తర్వాత పూజా హెగ్డేను తొలగించడం జరిగింది. ఆ స్థానంలో కొత్త హీరోయిన్ శ్రీ లీలను ఎంపిక చేయడంతో పూజా హెగ్డే పని అయిపోయిందని అంతా భావించారు. ఆ మధ్య హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరో గా రుపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా పూజా హెగ్డే ని హీరోయిన్ గా అనుకున్నారు. కానీ ఆ సినిమా నుంచి కూడా ఈ ముద్దుగుమ్మని తొలగించారని తెలుస్తోంది. మొత్తానికి చేతిలో ఒక్క ఆఫర్ లేక పోవడంతో పూజ హెగ్డే కనుమరుగవు పోతుందేమో అని అంత భావిస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో తన హాట్ ఫోటో షూట్స్ ఇంకా బాలీవుడ్ పరిచయాల కారణంగా షాహిద్ కపూర్ కి జోడిగా ఒక బడా చిత్రంలో నటించే అవకాశం దక్కించుకుంది. మలయాళ చిత్ర దర్శకుడు ఆండ్రూస్ దర్శకత్వంలో షాహిద్ కపూర్ హీరోగా రూపొందబోతున్న సినిమాలో పూజా హెగ్డే దాదాపుగా కన్ఫర్మ్ అయిందని హిందీ మీడియా వర్గాల ద్వారా కూడా సమాచారం అందుతుంది. వచ్చే నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి కేవలం మూడు నెలల్లోనే సినిమాను పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. షాహిద్ కపూర్ తో పూజా హెగ్డే నటించబోతున్న సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటే ఖచ్చితంగా బాలీవుడ్ తో పాటు మళ్ళీ సౌత్ లో కూడా పూజా హెగ్డే సందడి మూడు నాలుగు సంవత్సరాలు కనిపించే అవకాశాలు ఉన్నాయి.

# సంక్రాంతి బరిలో అయలాన్



శివకార్తికేయన్, రకుల్ ప్రీత్ సింగ్ జంటగా రూపొందుతోన్న పాన్ ఇండియా సినిమా 'అయలాన్'. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కెజెఆర్ స్టూడియోస్, 24ఎఎం స్టూడియోస్ పథకాలపై కోటపాడి జె. రాజేష్, ఆర్.డి. రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. 'అయలాన్' అంటే 'ఏలియన్' అని అర్థం. ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావడం ఇదే ప్రథమం. 'అయలాన్' చిత్రాన్ని సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాత కోటపాడి జె. రాజేష్ తెలిపారు. అతి త్వరలో విడుదల తేదీ వెల్లడిస్తామని ఆయన తెలిపారు. కోటపాడి జె. రాజేష్ మాట్లాడుతూ ''మేం ఎంతో ప్రేమతో, మనసుపెట్టి చేసిన చిత్రమిది. ఈ జర్నీలో మాకు కొన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోలేదు. పట్టుదలతో సినిమా చేశాం. క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావాలని అనుకోలేదు. అందుకే, విడుదల కొంత ఆలస్యం అయ్యింది. మాకు ఎంతో మద్దతు ఇస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. వాళ్ళ అంచనాలకు మించి సినిమా ఉంటుంది'' అని చెప్పారు.



# పెదకాపు-1 ప్రేక్షకులందరినీ అలరించి చాలా పెద్ద విజయం సాధిస్తుంది

యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు 1'. 'అఖండ'తో బ్లాక్‌బస్టర్ ను అందించిన ద్వారకా క్రియేషన్స్ పై మిర్యాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇటివలే విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. సెప్టెంబర్ 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. శ్రీకాంత్ అడ్డాల మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి ధన్యవాదాలు. ఇది విరాట్ కోసం పుట్టిందని తనతో తొలిసారి మాట్లాడినప్పుడు చెప్పాను. ఒక కొత్త హీరోతో ఇలాంటి కొత్త కథ చేసినప్పుడు ఒక నిర్మాత దన్ను ఇచ్చినపుడు .. దర్శకుడిగా అందరి తరుపున నిలబడి సినిమా చేసిన పేరుని ఎందుకు వొదులుకోవాలి. ఎప్పుడైనా ప్రోత్సాహం ఉంటేనే ఉత్సాహం వుంటుంది. ఇందులో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. పెదకాపు జర్నీ చాలా బావుంది. జర్నీ ఇంకా వుంది. ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుందని నచ్చుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పెదకాపు 1 నా నాల్గవ సినిమా. గతంలో చేసిన మూడు సినిమాలు వేరు .. పెదకాపు వేరు. ఈ సినిమాతో చాలా రోజులు జర్నీ చేశాను. ఈ జర్నీ నాతో పాటు ప్రయాణించిన అందరికీ థాంక్స్ చెప్పడం నా బాధ్యత. ఈ సినిమా షూటింగ్ పూర్తయిన వరకూ విరాట్ ఒంటిపై మచ్చలేని రోజు లేదు. అంతకష్టపడ్డాడు. ఈ కథని బలంగా నమ్మాం. ఈ పెదకాపు మీరు ఇచ్చే సక్సెస్ బట్టి ద్వారక క్రియేషన్స్ జర్నీ వుంటుంది. అది మీ చేతుల్లోనే వుంది. మీరు ఏది ఇచ్చిన తీసుకోవడానికి సిద్ధంగా వుంటాను. ఒక మనిషి కావచ్చు.. కుటుంబం, సమూహం, ప్రాంతం.. కావచ్చు. నా అనుకొనే వారికోసం కాపుకాచుకొని వుండే ప్రతి కాపు కి ఈ సినిమా అంకితం.' అన్నారు.

# "తెప్ప సముద్రం" లో మంగ్లీ పాటకి 2 మిలియన్ వ్యూస్



శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై అర్జున్ అంబటి, చైతన్య రావు హీరోలుగా కోరమీను ఫేమ్ కిశోరి దాత్రక్ హీరోయిన్ గా రవి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం తెప్ప సముద్రం. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి పి.ఆర్ మ్యూజిక్ అందించాడు. ఈ సినిమా నుంచి సింగర్ మంగ్లీ పాడిన "యాడున్నాడో" మాస్ బీట్ పాట ఎమ్ ఆర్ టి (MRT) ఆడియో ద్వారా విడుదల అయింది. అయితే ఈ పాట ఇప్పుడు యూట్యూబ్ లో రెండు మిలియన్ వ్యూస్ తో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా నిర్మాత రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ "తెప్ప సముద్రం" కథ నచ్చి ఖర్చుకు వెనకాడకుండా నిర్మించడం జరిగింది. సినిమా కూడా అద్భుతంగా వచ్చింది. అయితే సింగర్ మంగ్లీ పాడిన మాస్ బీట్ పాట "యాడున్నాడో" ను ఎమ్ ఆర్ టి (MRT) ఆడియో ద్వారా విడుదల చేసాం, ఇప్పుడు ఆ పాట యూట్యూబ్ లో ఇరవై లక్షల వ్యూస్ తో ట్రేండింగ్ లో ఉంది. త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం" అని తెలిపారు. దర్శకుడు సతీష్ రాపోలు మాట్లాడుతూ "గత పదేళ్లుగా చిత్ర పరిశ్రమలో దర్శకత్వ శాఖలో పని చేసాను. తెప్ప సముద్రం కథ నచ్చి నిర్మాత ముందుకు రావడం జరిగింది. అర్జున్, చైతన్య, కిశోరి, రవి శంకర్ గారు అద్భుతంగా సపోర్ట్ చేశారు. మంగ్లీ పాడిన "యాడున్నాడో" పాట యూట్యూబ్ లో ట్రేండింగ్ అవుతుంది. ఇప్పటికే ఇరవై లక్షల వ్యూస్ తో అద్భుతమైన కామెంట్స్ తో దూసుకుపోతోంది. మా చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తాం" అని తెలిపారు.



# నిధి వెబ్ సిరీస్ లో...

వేటాడే వాళ్లే కరువు``.. నిజానికి కన్నడ బ్యూటీ నిధి అగర్వాల్ అందచందాలు ప్రతిభ పూర్తిగా సద్వినియోగం కాలేదనే భావించాలి. ఈ భామ దురదృష్టం ఏమిటో కానీ, నటించిన ప్రతి సినిమా ఫెయిల్యూరే. ఒక్క ఇస్మార్ట్ శంకర్ తప్ప కెరీర్ లో చెప్పకోదగ్గ బ్లాక్ బస్టర్ లేదు. ఇస్మార్ట్ శంకర్ లోను నభా నటేష్ లాంటి హాట్ గాళ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేస్కోవడంతో అది కూడా తనకు ఏమంత కలిసి రాలేదు. ఇప్పుడు నిధి ఆశలన్నీ `హరిహర వీరమల్లు` పైనే. ఈ సినిమా తనకు బిగ్ బ్రేక్ ఇస్తుందని నిధి చాలా ఆశగా వేచి చూస్తోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తనకు లక్కీ ఛామ్ గా మారతాడా లేడా? అన్నది ఇప్పటికైతే సస్పెన్స్. వీరమల్లు చిత్రీకరణ అంతకంతకు ఆలస్యమవుతుంటే నిధి ఇంకా డైలమాలోనే ఉండిపోయింది. ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహిస్తుండగా, ఏఎం రత్నం నిర్మిస్తున్నారు. తదుపరి నిధి రెగ్యులర్ సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ లలోను నటించేందుకు దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుందని తెలిసింది. అయితే నిధి నెక్ట్స్ ఏంటి? అన్నదానిపై ఎలాంటి సమాచారం లేదు. ఇంతలోనే ఈ బ్యూటీ వెబ్ లో హాట్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఇన్ స్టాలో నిధి అగర్వాల్ షేర్ చేసిన ఓ హాట్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అందమైన కళ్లు.. పింక్ లిప్స్.. బొద్దుతనం ఈ అమ్మడికి అదనపు ఆకర్షణ అనడంలో ఎలాంటి సందేహం లేదు. సింపుల్ గా అల్లికల డిజైన్ తో రూపొందించిన డిజైనర్ ఫ్రాక్ లో నిధి టూ హాట్ గా ఉంది. ఈ ఫోటోగ్రాఫ్ చూడగానే నిధి అందాలకు ఫిదా అయిపోయామని యువతరం హార్ట్ ఈమోజీలను లవ్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు.

# రౌద్ర రూపాయ నమః ఫస్ట్ సింగిల్ లాంచ్



`బాహుబలి` ప్రభాకర్ ప్రధాన పాత్రలో రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తోన్న చిత్రం `రౌద్ర రూపాయ నమః`. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ మరియు చిత్రంలోని మొదటి లిరికల్ వీడియోను ఈ రోజు ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి లాంచ్ చేశారు. ``సుర సుర సుర అసురసురసుర ... హర హర హర అతి భయంకరా...సర సర సర సర నెత్తురు దూకెరా... బిర బిర బిర బిర కత్తులు దూసెరా`` అంటూ సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించగా జాన్ భూషణ్ స్వరపరిచారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా ఈ చిత్రంలోని పాటలు మార్కెట్ లోకి విడుదలయ్యాయి. నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ..``నా తొలి చిత్రంలోని తొలి పాటను రిలీజ్ చేసి మా యూనిట్ కు బ్లెస్సింగ్స్ అందించిన రాజ్ కందుకూరి గారికి నా ధన్యవాదాలు. దర్శకుడు పాలిక్ పక్కా ప్లానింగ్ తో ప్రభాకర్ గారి సపోర్ట్ తో ఎంతో హార్డ్ వర్క్ చేసి ఈ చిత్రాన్ని నిర్మించాము. సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలో చిత్రాన్ని గ్రాండ్ గా రిలీజ్ చేస్తాం`` అన్నారు. దర్శకుడు పాలిక్ మాట్లాడుతూ..``లక్కీ హ్యాండ్ అయిన రాజ్ కందుకూరి గారి చేతుల మీదుగా మా చిత్రంలోని ఫస్ట్ లిరికల్ సాంగ్, మోషన్ పోస్టర్ లాంచ్ కావడం ఎంతో శుభపరిణామంగా భావిస్తున్నాం. జాన్ భూషన్ చక్కటి బాణీ లు ఇవ్వగా అద్భుతమైన సాహిత్యాన్ని `బొంబాయి పోతావా రాజా` ఫేమ్ సురేష్ గంగుల అందించారు. అలాగే ప్రభాకర్ గారు, మోహన, రఘు, వెంకట్ ఆకట్టుకునే హావభావాలు కనబరిచారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా మా చిత్రంలోని పాటలు వినవచ్చు`` అన్నారు.




# లక్కీ భాస్కర్ షూటింగ్ ప్రారంభం

దుల్కర్ సల్మాన్ భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత డిమాండ్ ఉన్న మరియు అత్యంత విజయవంతమైన పాన్‌ఇండియా నటులలో ఒకరు. ఆయన కథల ఎంపికలో వైవిధ్యాన్ని చూపుతూ, ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తూ ఉన్నత శిఖరాలకి చేరుకుంటున్నారు. 'సీతా రామం' తర్వాత, ఆయన ప్రతిభావంతులైన దర్శకుడు వెంకీ అట్లూరితో తెలుగులో తన తదుపరి చిత్రం 'లక్కీ భాస్కర్'ను ప్రకటించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గత కొన్నేళ్లుగా విభిన్న చిత్రాలను అందిస్తూ తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత చురుకైన నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకుంది. వారు ఇప్పుడు పాన్‌ఇండియా మార్కెట్ పై దృష్టి పెట్టారు. సార్/వాతి తర్వాత దర్శకుడు వెంకీ అట్లూరితో ఇది వారి రెండవ పాన్‌ఇండియా చిత్రం. 'లక్కీ భాస్కర్' షూటింగ్ సెప్టెంబర్ 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నిర్మాతలు, దర్శకుడు, నటీనటులు పాల్గొని సినిమాపై ఎంతో నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.